www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

గురువారం 27
నవంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 90 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## ఉచితంగా 'అడోబ్ ఫోటోషాప్' సబ్‌స్క్రిప్షన్

అందరినీ ఆశ్చర్యపరుస్తూ టెక్ దిగ్గజం గూగుల్ కీలక నిర్ణయం తీసుకుంది. గూగుల్ క్రోమ్ బ్రౌజర్ కస్టమర్లకు ఇమేజ్-ఎడిటింగ్ సాఫ్ట్ వేర్ అడోబ్ ఫోటోషాప్ ప్రీమియం వెబ్ వెర్షన్‌ను పూర్తి ఉచితంగా అందించాలని నిర్ణయించింది. భారత్‌తో పాటు అనేక దేశాల్లో సైలెంట్‌గా అందుబాటులోకి తెచ్చిన ఈ లిమిటెడ్ టైమ్ ఆఫర్ 2026, చివరి వరకు ఎలాంటి ఛార్జీలు లేకుండా అందిస్తున్నట్టు గూగుల్ వెల్లడించింది. గూగుల్ క్రోమ్ ఎక్స్‌టెన్షన్ ద్వారా లభిస్తున్న ఈ ఫీచర్‌ను ప్రత్యేకంగా డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరం లేదు. దీన్ని ఉపయోగించడానికి గూగుల్ క్రోమ్‌లో ఫోటోషాప్ ఎక్స్‌టెన్షన్‌ను యాడ్ చేసుకోవాలి.



## రూ.19,919 కోట్ల విలువైన నాలుగు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం..

- ఎలక్ట్రికల్ వాహనాలు, రక్షణ రంగానికి కీలకంగా పరిగణించే రూ.7,280 కోట్ల అరుదైన రేర్ ఎర్త్ పర్మనెంట్ మ్యాగ్నెట్ మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ సైతం ఉన్నది.
- పూణే మెట్రో పొడిగింపునకు రూ.9,858 కోట్లు
- దేవభూమి ద్వారక (ఓఖా)-కనాలస్ రైల్వే లైన్ డబ్లింగ్ కోసం రూ.1,457 కోట్లు,
- చైనా ఎగుమతి నియంత్రణలను కఠినతరం చేసిన నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం

# తెలంగాణ వృద్ధికి 'సఫ్రాన్'మైలురాయి

## విమానయాన రంగానికి కొత్త రెక్కలు

- దేశాన్ని ప్రపంచ ఎంఆర్ఓ కేంద్రంగా మార్చేందుకు సఫ్రాన్ కేంద్రం దోహదపడుతుందని వెల్లడి
- ప్రపంచంలోనే మూడో అతిపెద్ద విమానయాన మార్కెట్ భారత్‌దేనని ప్రకటన
- పెద్ద కలలు కంటున్నాం..
- అంతకన్నా పెద్ద పనులు చేస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నామని వ్యాఖ్య
- సంస్కరణల భారతావని పెట్టుబడిదారులకు
- విశ్వసనీయ భాగస్వామిగా నిలుస్తోందన్న ప్రధాని
- పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్

భారత్ ప్రస్తుతం సంస్కరణల ఆధారిత దేశంగా మారి కీలక నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులకు విశ్వసనీయ భాగస్వామిగా నిలుస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఫ్రాన్స్‌కు చెందిన దిగ్గజ ఏరోస్పేస్, రక్షణరంగ సంస్థ సఫ్రాన్ రూ. 1,300 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లోని జీఎంఆర్ ఏరోస్పేస్ అండ్ ఇండ్రస్టియల్ పార్క్ సెజ్‌లో ఏర్పాటు చేసిన 'లీప్'ఇంజిన్ల నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ (ఎంఆర్ఓ) కేంద్రాన్ని (సఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా) ప్రధాని బుధవారం వర్చువల్‌గా ప్రారంభించారు. వచ్చే ఏడాది నుంచి కార్యకలాపాలు ప్రారంభం కానున్న ఈ కేంద్రంలో ఏటా 300 వాణిజ్య విమానాలకు చెందిన 'లీప్'ఇంజిన్ల సర్వీసింగ్ వీలవనుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ 'నేటి నుంచి భారత విమానయాన రంగం కొత్త పుంతలు తొక్కనుంది. సఫ్రాన్ కంపెనీకి చెందిన ఈ కొత్త కేంద్రం భారత్‌ను ఒక గ్లోబల్ ఎంఆర్ఓగా మార్చేందుకు సహాయపడుతుంది'అని చెప్పారు. ఈ కేంద్రం విమానాయన రంగంలో దేశ యువతకు ప్రత్యేకించి దక్షిణాది - మిగతా3లో



## ఢిల్లీలో తీవ్రమవుతున్న వాయు కాలుష్యం..

- నేను వాకింగ్‌కు వెళ్లి ఇబ్బందిపడ్డాను
- ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
- మంగళవారం గంటసేపు వాకింగ్‌కు వెళ్లినట్లు చెప్పిన సీజేఐ
- శ్వాస సంబంధిత సమస్యలు ఎదురయ్యాయని వెల్లడి
- వర్చువల్ మోడ్ విచారణకు అనుమతించాలని సీనియర్ న్యాయవాది విజ్ఞప్తి
- బార్ అసోసియేషన్ అంగీకరిస్తే ఆ దిశగా చర్యలు తీసుకుంటామన్న సీజేఐ



## శబరిమలలో మళ్లీ పెరిగిన రద్దీ

అయ్యప్ప స్వామి దర్శనానికి 4-5 గంటల సమయం

శబరిమల సన్నిధానంలో ఇసుకేస్తే రాలనంతగా అయ్యప్ప భక్తులు

తొలి నాలుగు రోజుల్లో రికార్డు స్థాయిలో భక్తులు దర్శనానికి తరలివచ్చారు

వారం రోజుల్లో ఆరున్నర లక్షల మంది అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు

### పంచాయతీ ఎన్నికల నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



- నేటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు..
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దిశానిర్దేశం
- కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికలు నిర్వహించాలని సూచన
- ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలన్న ఎన్నికల కమిషనర్

హైదరాబాద్

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని తెలిపారు హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలు, సూచలను జారీచెశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల నియామావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆమె అన్నారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సందర్భంగా చర్చించారు. అదనపు డీజీ మహేశ్ భగవత్, పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, - మిగతా3లో

# ప్రధాని మోదీని, కేంద్ర మంత్రులను ఆహ్వానించాలి



- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌పై సీఎం రేవంత్ సమీక్ష
- దేశ విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖులను సమ్మిట్‌కు ఆహ్వానించేందుకు ముందుగానే జాబితాను సిద్ధం చేయాలి
- ఆహ్వానితులకు అనుగుణంగా ఎక్కడా లోటు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలి

హైదరాబాద్

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు వివిధ శాఖలకు చెందిన కేంద్ర మంత్రులను సైతం ఆహ్వానించాలన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈరోజు(బుధవారం, నవంబర్ 26వ తేదీ) తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌పై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. దీనిలో భాగంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పీఎం మోదీని, కేంద్ర మంత్రులను ఆహ్వానించాలన్నారు. అలాగే దేశ విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖులను సమ్మిట్‌కు ఆహ్వానించేందుకు ముందుగానే జాబితాను సిద్ధం చేయాలన్నారు. - మిగతా3లో

# కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి

- సర్పంచ్ ఎన్నికల్లో పోటీపై బీజేపీ సంచలన నిర్ణయం
- గత రెండు సంవత్సరాలలో పంచాయితీలను పూర్తిగా నిర్వీర్యం చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకొని ఎన్నికల్లో పోటీ చేస్తుంది



హైదరాబాద్

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. వార్డు మెంబర్ స్థాయి నుండి జడ్పీటీసీ వరకు అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేయాలని డిసైడ్ అయింది. ఈ మేరకు పంచాయతీ ఎన్నికలపై ఇవాల బీజేపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బీజేపీ స్టేట్ చీఫ్ రామచందర్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో స్థానిక ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని ఈ సందర్భంగా - మిగతా3లో

## ఎస్ఐఆర్‌ను ఆపలేం, కానీ..

- పలు రాష్ట్రాల్లో ప్రక్రియ కొనసాగుతున్నందున నిలుపుదల చేయలేం
- పిటిషన్లపై విచారణ కొనసాగుతుంది
- "అవసరమని తేలితే ఎన్నికల సంఘాన్ని తేదీ పొడిగించమని ఆదేశించవచ్చు.
- డిసెంబర్ 1వ తేదీలోపు కౌంటర్ దాఖలు చేయాలి

## మొరాయించిన గూగుల్ మీట్.. వేలాది యూజర్లకు అవస్థలు

- దేశవ్యాప్తంగా నిలిచిపోయిన గూగుల్ మీట్ సేవలు
- మీటింగ్‌లలో చేరలేక వేలాది మంది యూజర్ల ఇబ్బందులు
- 502 ఎర్రర్, సర్వర్ కనెక్షన్ సమస్యలతో అవస్థలు
- సమస్య ఉన్నట్లు అంగీకరించిన గూగుల్



# ఢిల్లీలో తీవ్రమవుతున్న వాయు కాలుష్యం

దేశ రాజధాని ఢిల్లీలోని వాయు కాలుష్యంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ కాలుష్యం వల్ల తాను కూడా ఇబ్బందిపడ్డానని తెలిపారు. ఢిల్లీలో వాయు కాలుష్యం ఇటీవల నిత్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్న విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం తాను గంటసేపు వాకింగ్‌కు వెళ్లానని, ఆ సమయంలో తనకు శ్వాస సంబంధిత సమస్యలు ఎదురయ్యాయని వెల్లడించారు. సుప్రీంకోర్టు విచారణలను వర్చువల్ మోడ్‌కు మార్చడానికి బార్ అసోసియేషన్ అంగీకరిస్తే కోర్టు ఆ దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇటీవల వాయు నాణ్యత సూచీలు దారుణంగా పడిపోయాయని, కాలుష్య తీవ్రత వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఈ నేపథ్యంలో 60 ఏళ్లకు పైబడిన న్యాయవాదులు వ్యక్తిగతంగా కోర్టుకు రావడానికి బదులుగా వర్చువల్ విధానంలో విచారణకు హాజరు కావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది విజ్ఞప్తి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఈ వ్యాఖ్యలతో ఏకీభవించారు. అరవై ఏళ్ల వయస్సులో తాము వాయు కాలుష్యంతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు



తెలిపారు. దీంతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, తాను కూడా ఇబ్బందిపడుతున్నానని అన్నారు. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం రెండు వారాల క్రితమే ఢిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా కోర్టుకు హాజరు కానవసరం లేదని, వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిపింది. దీనిపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ తాను కూడా ఇబ్బంది పడుతున్నానని అన్నారు. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం రెండు వారాల క్రితమే ఢిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా కోర్టుకు హాజరు కానవసరం లేదని, వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని లాయర్లకు సూచించింది. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిపింది. ఇదిలావుంటే రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ తీవ్రంగా పడిపోతుండటంతో పర్యావరణ శాఖ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విధులకు హాజరయ్యే సిబ్బందిలో 50 శాతం మంది ఇంటి నుంచే పనిచేయాలని, మిగిలిన సగం మంది మాత్రమే కార్యాలయాలకు రావాలని ఆదేశించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం-1986లోని సెక్షన్ 5 నిబంధన ప్రకారం ఈ ఆదేశాలు జారీచేసింది.

# శబరిమలలో మళ్లీ పెరిగిన రద్దీ

**పథనంతిట్ట:** శబరిమలలో మళ్లీ భక్తుల రద్దీ పెరిగింది. వారం క్రితం మాదిరిగా.. శబరిమల సన్నిధానంలో ఇసుకేస్తే రాలనంతగా అయ్యప్ప భక్తులు కనిపిస్తున్నారు. దీంతో.. అయ్యప్ప స్వామి దర్శనానికి 4-5 గంటల సమయం పడుతోంది. మండల పూజ సీజన్‌లో భాగంగా ఈ నెల 16న శబరిమలలోని అయ్యప్ప స్వామి ఆలయం తలుపులు తెరుచుకోగా.. తొలి నాలుగు రోజుల్లో రికార్డు స్థాయిలో భక్తులు దర్శనానికి తరలివచ్చారు. వారం రోజుల్లో ఆరున్నర లక్షల మంది అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. కోళిక్కోడ్‌కు చెందిన ఓ వృద్ధురాలు రద్దీ కారణంగా శరణ్‌గుత్తి వద్ద మృతిచెందడంతో.. కేరళ హైకోర్టు కల్పించుకుంది. రోజువారీ స్పాట్ బుకింగ్‌లను ఐదు వేలకు పరిమితం చేసింది. భక్తుల దర్శనానికి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు(టీడీబీ) కోర్టుకు చెప్పడంతో.. శనివారం నాటి విచారణ సందర్భంగా స్పాట్ బుకింగ్‌లపై విధించిన ఆంక్షలను తొలగించింది. దీంతో.. ఆదివారం నుంచి స్పాట్ బుకింగ్‌లు పెరిగాయి. నిజానికి రోజుకు 70 వేల మంది భక్తులు దర్శించుకునేలా ఆన్‌లైన్ స్లాట్లు విడుదలవ్వగా.. మండల సీజన్‌తో పాటు.. మకరవిళక్కు వరకు కూడా స్లాట్లు బుక్ అయిపోయాయి. దీంతో.. స్పాట్ బుకింగ్‌కు డిమాండ్ పెరిగింది. ఈ కారణంగా బుధవారం ఉదయం నుంచి శబరిమలలో భక్తుల రద్దీ పెరిగింది. పంపాబేస్ నుంచే భక్తులు కిక్కిరిసిపోయి కనిపిస్తున్నారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో



పంపా వద్ద రద్దీ సాధారణంగా కనిపించినా.. 4 గంటల నుంచి పెరుగుతూ వచ్చింది. దీని ప్రభావం మధ్యాహ్నానికి నీలిమల, శరణ్‌గుత్తి ప్రాంతాల్లో కనిపించింది. నిటారు కొండపై భక్తులు గంటల కొద్దీ వేచిచూసిన దృశ్యాలను 'సాక్షి డిజిటల్' యూట్యూబ్‌లో ఎక్స్‌క్లూజివ్‌గా ప్రచురించింది. నడపండాల్ క్యూలైన్లలో కూడా భక్తులు వందల సంఖ్యలో వేచిచూసిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. భక్తులు శరణ్‌గుత్తి నుంచి సన్నిధానం చేరుకోవడానికి నాలుగు గంటల సమయం పడుతోంది. నడపండాల్ నుంచి 18 మెట్లను ఎక్కడానికి మరో అరగంట.. అక్కడి నుంచి ఫ్లైఓవర్ మీదుగా అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి ఇంకో అరగంట పడుతోందని శబరిమల యాత్రకు వెళ్లిన హైదరాబాద్‌కు చెందిన భక్తులు 'సాక్షి'కి వివరించారు.

## మొరాయించిన గూగుల్ మీట్.. వేలాది యూజర్లకు అవస్థలు



ప్రముఖ వీడియో కాన్ఫరెన్సింగ్ ప్లాట్‌ఫాం గూగుల్ మీట్‌లో బుధవారం మధ్యాహ్నం నుంచి తీవ్ర అంతరాయం ఏర్పడింది. దేశవ్యాప్తంగా వేలాది మంది వినియోగదారులు ఆన్‌లైన్ సమావేశాల్లో చేరలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లాగిన్ సమస్యలతో పాటు, చాలామందికి "502 ఎర్రర్" అనే సందేశం కనిపిస్తుండటంతో గందరగోళం నెలకొంది. ఔటేజ్ ట్రాకింగ్ వెబ్‌సైట్ 'డౌన్‌డిటెక్టర్' నివేదిక ప్రకారం, సుమారు 65 శాతం మంది యూజర్లు వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయలేకపోతున్నారు. మరో 33 శాతం మంది సర్వర్ కనెక్షన్ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. ఈ సమస్య ప్రధానంగా భారత్‌లోని వినియోగదారులపై ప్రభావం చూపుతున్నప్పటికీ, ఇతర దేశాల నుంచి కూడా కొందరు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ అంతరాయంపై గూగుల్ స్పందించింది. తమ సర్వీసుల్లో సమస్య తలెత్తినట్లు కంపెనీ స్టేటస్ డ్యాష్‌బోర్డులో నిర్ధారించింది. అయితే, సమస్యకు గల కారణాలు, పరిష్కారానికి పట్టే సమయంపై స్పష్టత ఇవ్వలేదు. ఈ సాంకేతిక లోపం కారణంగా ఆఫీస్ మీటింగ్‌లు, ఆన్‌లైన్ క్లాసులు, ఇతర వర్చువల్ కార్యక్రమాలకు తీవ్ర ఆటంకం కలిగింది. దీంతో చాలామంది ఇతర ప్రత్యామ్నాయ ప్లాట్‌ఫామ్‌ల వైపు చూడాల్సి వచ్చింది.

## ఉగ్రవాదికి ఆశ్రయం నిందితుడి అరెస్ట్

**న్యూఢిల్లీ :** నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు కేసులో ఔఎం మరో నిందితుడిని అరెస్టు చేసింది. దర్యాప్తు సంస్థ తెలిపిన ప్రకారం, ఈ నిందితుడు కారు పేలుడుకు ముందు ప్రధాన నిందితుడు, ఉగ్రవాది ఉమర్ ఉన్ నబీకి సహకరించాడు. అతనికి ఆశ్రయం కల్పించడంతో పాటు అవసరమైన సహాయం అందించాడని అభియోగాలు ఉన్నాయి. ఢిల్లీలో కారు పేలుడు ఘటనలో తాజాగా అరెస్టు అయిన నిందితుడి పేరు షోయెబ్. అతడు హర్యానాలోని ఫరీదాబాద్‌లోని ధౌజ్ గ్రామానికి చెందినవాడు. రెండు వారాల కింద ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటనకు ముందు వరకు నిదింతుడు షోయెబ్ ఉగ్రవాది ఉమర్‌కు తన ఇంట్లో ఆశ్రయం ఇచ్చాడు.

# ఎస్ఐఆర్‌ను ఆపలేం, కానీ..



**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను నిలిపివేయాలన్న పిటిషనర్లకు సుప్రీంకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. పలు రాష్ట్రాల్లో ప్రక్రియ కొనసాగుతున్నందున నిలుపుదల చేయలేమని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశాశారు. అయితే పిటిషన్లపై విచారణ కొనసాగుతుందని పేర్కొంటూ కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలను ఆయన ఆదేశించారు.

పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా దాఖలైన పలు పిటిషన్లను బుధవారం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి నేతృత్వంలోని ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఈ సందర్భంగా.. ఎస్ఐఆర్ విషయంలో రాజకీయ పార్టీలు లేనిపోని భయాందోళనలు కలిగిస్తున్నాయి ఈసీ పేర్కొంది. ఈ క్రమంలో.. కేరళ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సర్వోన్నత న్యాయస్థానం డిసెంబర్ 1వ తేదీలోపు కౌంటర్ దాఖలు చేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘాన్ని, ఆ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను వివరణ కోరింది. తదుపరి విచారణను డిసెంబర్ 2వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఎస్ఐఆర్ విషయంలో కేరళ ప్రభుత్వం రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసింది.

ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ వేరుగా పిటిషన్‌లో ఇప్పటికే (నవంబర్ 21వ తేదీన) సుప్రీం కోర్టు ఈసీకి నోటీసులు జారీ చేసింది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసేదాకా ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని వేసిన మరో పిటిషన్‌పైనే ఇవాళ సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. డిసెంబర్ 9-11 తేదీల మధ్యలో కేరళలో లోకల్ బాడీ ఎలక్షన్స్ జరగాల్సి ఉంది. తమిళనాడు నుంచి ఎస్ఐఆ ర్‌కు అన్నాడీఎంకే మద్దతుగా అప్లికేషన్‌ను సమర్పించింది. అధికార డీఎంకే సహా అన్ని పార్టీలు వ్యతిరేకిస్తూ పిటిషన్ దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై విచారణను డిసెంబర్ 4వ తేదీకి వాయిదా వేసింది. పుదుచ్చేరి నుంచి ప్రతిపక్ష నేత ఆర్ శివ వేరుగా పిటిషన్ వేశారు. అలాగే..

పశ్చిమ బెంగాల్ నుంచి అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీతో పాటు కాంగ్రెస్ కమిటీ పిటిషన్లు వేసింది. ఈ పిటిషన్‌పై విచారణ డిసెంబర్ 9వ తేదీకి వాయిదా వేసింది. అయితే.. అదే తేదీన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా విడుదల కావాల్సి ఉందని విషయం ధర్మాసనం దృష్టికి వెళ్లగా.. అవసరమైతే ఆ గడువును(డ్రాఫ్ట్ రోల్స్ ప్రచురణ) పొడిగించవచ్చని సీజేఐ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు.

"అవసరమని తేలితే ఎన్నికల సంఘాన్ని తేదీ పొడిగించమని ఆదేశించవచ్చు. ఆ తేదీ(డిసెంబర్ 9) కారణంగా కోర్టుకు అధికారమే లేదని చెప్పలేం. కోర్టు ఎప్పుడైనా తేదీ పొడిగించమని చెప్పగలదు" అని అన్నారాయన.

**ఎస్ఐఆర్ ఉద్దేశ్యం**

ఎస్ఐఆర్ అనేది ఓటర్ల జాబితా ఖచ్చితత్వం కోసం ఎన్నికల సంఘం చేపట్టే ప్రత్యేక సవరణ ప్రక్రియ. ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో ఇది వివాదాస్పదమై, సుప్రీం కోర్టుకు చేరింది. దీని ఉద్దేశం..

ఓటర్ల జాబితాలో తప్పులు సరిచేయడం

కొత్తగా అర్హులైన ఓటర్లను చేర్చడం

మరణించిన లేదా అర్హత కోల్పోయిన వారిని తొలగించడం

స్థానిక ఎన్నికలు లేదా ముఖ్యమైన ఎన్నికల ముందు జాబితా ఖచ్చితత్వం పెంచడం

ఎస్ఐఆర్ ప్రక్రియలో.. డ్రాఫ్ట్ రోల్స్ ప్రచురణ.. ప్రస్తుత ఓటర్ల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచడం.

అభ్యంతరాలు/సవరణలు స్వీకరణ.. ప్రజలు తమ పేర్లు లేకపోవడం, తప్పులు ఉండడం వంటి అంశాలను తెలియజేయవచ్చు.

ఫీల్డ్ వెరిఫికేషన్.. అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు ధృవీకరిస్తారు.

## రూ.19,919 కోట్ల విలువైన నాలుగు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం..

మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించేందుకు రూ. 19,919 కోట్ల విలువైన నాలుగు కీలక ప్రాజెక్టులకు కేంద్రమంత్రి వర్గం బుధవారం ఆమోదముద్ర వేసింది. ఇందులో ఎలక్ట్రికల్ వాహనాలు, రక్షణ రంగానికి కీలకంగా పరిగణించే రూ. 7,280 కోట్ల అరుదైన రేర్ ఎర్త్ పర్మనెంట్ మ్యాగ్నెట్ మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ సైతం ఉన్నది. పూణే మెట్రో పొడిగింపునకు రూ. 9,858 కోట్లు, దేవభూమి ద్వారక (ఓఖా)-కనాలస్ రైల్వే లైన్ డబ్లింగ్ కోసం రూ. 1,457 కోట్లు, బద్లాపూర్-కర్జాత్ మూడు, నాల్గో రైల్వే లైన్లకు రూ. 1,324 కోట్లు కేటాయింస్తూ నిర్ణయించారు. రేర్ ఎర్త్ పర్మనెంట్ మ్యాగ్నెట్ మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్టుకు గతంలో అంచనా వేసిన రూ. 2500 కోట్ల ప్యాకేజీ కంటే మూడు రెట్లు ఎక్కువ కేటాయించారు. చైనా ఎగుమతి నియంత్రణలను కఠినతరం చేసిన నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. రేర్ ఎర్త్ రా మెటీరియల్‌ను చైనా 60 నుంచి 70శాతం ప్రెసెసింగ్‌లో 90శాతం నియంత్రిస్తుంది. ఈ క్రమంలో ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు కేంద్రం తొలిసారిగా కొత్త ప్రాజెక్టును ఆమోదించింది. ఈ పథకం సింటెర్డ్ %=జూవీ% ఉత్పత్తి కోసం ఇంటిగ్రేటెడ్ తయారీ సౌకర్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యం. ఇందులో రేర్ ఎర్త్ ఆక్సైడ్‌లను వెలికి తీసి చివరకు మ్యాగ్నెట్స్‌గా మారుస్తారు. అయితే, భారత్ ఈ రంగం ఇప్పటికీ పరిమిత నిధులు, సాంకేతిక నైపుణ్యం లేకపోవడం, సుదీర్ఘ ప్రాజెక్ట్ తదితర అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నది. ప్రభుత్వ మద్దతు లేకుండా వాణిజ్య ఉత్పత్తి ప్రస్తుతం సాధ్యం కాదు. మైనింగ్ కారణంగా జరిగే పర్యావరణ నష్టాలు ఈ రంగాన్ని మరింత క్లిష్ట తరం చేస్తాయి. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. భారతదేశంలో ఉపయోగించడానికి రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్‌ను ఎగుమతి చేసేందుకు చైనా ప్రాథమిక లైసెన్సులు జారీ చేసింది. కానీ, భారతీయ కంపెనీలకు ఇంకా లైసెన్సులు జారీ చేయలేదు. ఆక్సైడ్ కోసం భారతదేశ వార్షిక డిమాండ్ సుమారు 2వేల టన్నులు. అనేక ప్రపంచ సరఫరాదారులు కొరత తీర్చడానికి ఆసక్తి చూపుతున్నారు. భవిష్యత్తులో రేర్ ఎర్త్ మూకాల విదేశీ దిగుమతులపై భారత్ ఆధారపడటాన్ని తగ్గించేందుకు సింక్రోనస్ రిలక్టెన్స్ మోటార్లపై అధ్యయనాలకు కేంద్రం నిధులు సమకూరుస్తోంది. ఏప్రిల్‌లో చైనా ఎగుమతి నియంత్రణలను కఠినతరం చేసిన తర్వాత భారత్ సరఫరా గొలుసు అభివృద్ధిని వేగవంతం చేసింది. చైనా-యూఎస్ మధ్య వాణిజ్య ఉద్రిక్తతల మధ్య.. చైనా ఈ 17 కీలక అంశాలను వ్యూహాత్మక ఆయుధంగా ఉపయోగించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలైలో కీలకమైన ఖనిజాలను ఆయుధీకరించకూడదని.. స్థిరమైన, వైవిధ్యభరితమైన సరఫరా గొలుసులను నిర్ధారించాలని హెచ్చరించారు. భారత్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 2,270 టన్నుల అరుదైన భూమి లోహాలు, సమ్మేళనాలను దిగుమతి చేసుకుంది. ఇది మునుపటి సంవత్సరం కంటే దాదాపు 17శాతం ఎక్కువ. ఈ సరఫరాలలో 65 శాతం కంటే ఎక్కువ చైనా నుంచి దిగుమతి అయ్యాయి.

## 41 మంది నక్సల్స్ లొంగుబాటు.

**రెండు రోజుల క్రితం ఆయుధ విరమణపై మావోయిస్టులు సంచలన ప్రకటన**



మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన 41 మంది నక్సల్స్ బీజాపూర్‌లో పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 12 మంది మహిళలు కూడా ఉన్నారు. కాగా ఇదివరకే మావోయిస్టులు పార్టీకి చెందిన కొంతమంది అగ్రనేతలు ఎన్‌కౌంటర్‌లో చనిపోవడంతో పాటు పలువురు అగ్రనేతలు పోలీసుల ఎదుట లొంగిపోయారు. దీంతో మావోయిస్టు పార్టీ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. రెండు రోజుల క్రితం ఆయుధ విరమణపై మావోయిస్టులు సంచలన ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. తాము ఆయుధాలు వీడేందుకు సిద్ధంగా ఉన్నామని మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. ఈ మేరకు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. ఆపరేషన్ కగార్‌లో భాగంగా మూడు రాష్ట్రాల్లో కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధ విరమణ తేదీని ప్రకటిస్తామని లేఖలో పేర్కొన్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలను పంపించారు. మావోయిస్టు ప్రతినిధి పేరుతో సీఎంలకు లేఖ అందింది. ఈ లేఖలో మావోయిస్టులు తాము ఆయుధాలు వీడి, సాధారణ జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ముఖ్యంగా, కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ సోను దాదా తీసుకున్న 'పోరాటం నిలిపివేయాలన్న' నిర్ణయానికి తాము పూర్తి మద్దతు ఇస్తున్నామని ఈ లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ మావోయిస్టు ప్రతినిధులు ఆయుధాలు విడిచిపెట్టి, ప్రభుత్వ పునరావాస పథకాలను పొందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే ఇవాళ 41 మంది మావోయిస్టులు లొంగిపోయారు.

## బైక్‌ను ఢీకొట్టిన కారు.. దాని టాప్‌పై పడిన బాలుడు, అలాగే నడిపిన డ్రైవర్



**భోపాల్:** వేగంగా దూసుకొచ్చిన కారు ఒక బైక్‌ను ఢీకొట్టింది. దానిపై ప్రయాణించిన ఇద్దరు వ్యక్తులు రోడ్డుపై పడ్డారు. మహిళ చేతిలో ఉన్న పసి బాలుడు గాల్లో ఎగిరి కారు టాప్‌పై పడ్డాడు. డ్రైవర్ ఆపకపోవడంతో పది కిలోమీటర్ల వరకు ప్రమాదకరంగా కారు టాప్‌పైనే ఉన్నాడు. గాయపడిన ఆ చిన్నారిని హాస్పిటల్‌లో అడ్మిట్ చేసిన తర్వాత కారులోని వారు పారిపోయారు. మధ్యప్రదేశ్‌లోని రేవా జిల్లా ఈ సంఘటన జరిగింది. నవంబర్ 24న సాయంత్రం 7 గంటల సమయంలో వదిన మున్నీ సాకేత్, ఆమె పసిబిడ్డ సూరజ్‌తో కలిసి ఉమేష్ బైక్‌పై వెళు తున్నాడు. బహెరా దాబర్ గ్రామం సమీపంలో వేగంగా దూసుకొచ్చిన స్కార్పియో వారి బైక్‌ను ఢీకొట్టింది. ఉమేష్, మున్నీ రోడ్డుపై పడిపోయారు. కాగా, ప్రమాదం ధాటికి ఏడాదిన్నర వయస్సున్న సూరజ్ గాల్లోకి ఎగిరి స్కార్పియో టాప్‌పై పడ్డాడు. అయినప్పటికీ డ్రైవర్ ఆ వాహనాన్ని ఆపలేదు. సుమారు పది కిలోమీటర్లు అలాగే నడిపాడు. గమనించిన పలువురు ఆ కారును వెంబడించారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. మరోవైపు కారు టాప్‌పై ఉన్న చిన్నారిని అందులో ఉన్న వారు లోపలకు లాగారు. తల, శరీరానికి గాయాలైన పసి బాలుడ్ని ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్చి పారిపోయారు. ఆసుపత్రి సిబ్బంది సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. కాగా, చిన్నారి తల్లి, బంధువైన వ్యక్తి సిధిలోని జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బైక్ ప్రమాదంలో గాయపడిన ఆ ముగ్గురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నదని పోలీస్ అధికారి తెలిపారు. బైక్‌ను ఢీకొట్టిన ఉత్తరప్రదేశ్ రిజిస్టర్ నంబర్ కారు, నిర్లక్ష్యంగా వ్యవహరించిన డ్రైవర్ కోసం వెతుకుతున్నట్లు వివరించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# తెలంగాణ వృద్ధికి 'సఫ్రాన్'మైలురాయి

-మొదటిపేజీ తరువాయి

ప్రాంత యువతీయువకులకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందన్నారు. సఫ్రాన్ బోర్డు, అధికారుల బృందంతో జరిగిన చర్చల్లో భారత్‌పట్ల వారికి ఉన్న విశ్వాసం, ఆశాభావాన్ని గమనించినట్లు పేర్కొన్నారు. దేశంలో సఫ్రాన్ పెట్టుబడులు ఇదే వేగంతో కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా సఫ్రాన్ బృందానికి ప్రధాని అభినందనలు తెలియజేశారు.

**ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి...**

భారత విమానయాన రంగం ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన మార్కెట్‌లలో ఒకటని ప్రధాని మోదీ చెప్పారు. దేశీయ విమానయాన మార్కెట్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మార్కెట్‌గా ఉందని వివరించారు. దేశ ప్రజల ఆకాంక్షలు కొత్త శిఖరాలకు చేరుకుంటున్నాయన్న ఆయన.. వాటి ఫలితంగా దేశంలో విమాన ప్రయాణానికి డిమాండ్ పెరుగుతోందన్నారు. డిమాండ్‌ను తీర్చడానికి విమానయాన సంస్థలు విమానాల సంఖ్యను పెంచుకుంటున్నాయని తెలిపారు. భారతీయ విమానయాన కంపెనీలు 1,500 కంటే ఎక్కువ కొత్త విమానాల కోసం ఆర్డర్లు ఇచ్చినట్లు మోదీ పేర్కొన్నారు.

**పెరిగిన ఎంఆర్ఓ అవసరం...**

విమానయాన రంగం వేగంగా విస్తరిస్తున్నందున ఎంఆర్ఓ కేంద్రాల అవసరం కూడా పెరిగిందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం మరమ్మతుల కోసం దేశంలో 85 శాతం విమానాలు విదేశాలకు వెళ్తున్నాయని.. ఈ పరిణామం విమానయాన సంస్థల ఖర్చుల పెరుగుదల, సర్వీసుల్లో జాప్యానికి కారణమవుతోందని మోదీ పేర్కొన్నారు. ఇది దేశ విమానయాన రంగానికి ఏమాత్రం మంచిది కాదని.. అందుకే ప్రపంచంలోని ప్రధాన ఎంఆర్ఓ కేంద్రాల్లో ఒకటిగా భారత్‌ను నిలిపేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. తొలిసారిగా ఒక అంతర్జాతీయ సంస్థ భారత్‌లో డీప్ లెవెల్ సర్వీసింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తోందని మోదీ తెలియజేశారు. సఫ్రాన్ అందించే అంతర్జాతీయ స్థాయి శిక్షణ, విజ్ఞాన బదిలీ, భారతీయ సంస్థలతో భాగస్వామ్యం రాబోయే ఏళ్లలో మొత్తం ఎంఆర్ఓ వ్యవస్థకు కొత్త ఊపు, దిశను ఇచ్చే శ్రామిక శక్తిని తయారు చేసేందుకు సహాయపడుతుందని ప్రధాని చెప్పారు.

**డిజైన్ ఇన్ ఇండియా..**

'డిజైన్ ఇన్ ఇండియా'ను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని.. ఈ నేపథ్యంలో భారత్‌లో విమాన ఇంజిన్, విడిభాగాల తయారీ సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ప్రధాని మోదీ సఫ్రాన్ బృందాన్ని కోరారు. ఏరోస్పేస్ ప్రొపల్షన్ సిస్టమ్స్‌లో సఫ్రాన్ కంపెనీ విస్తృతంగా పనిచేస్తోందన్న ప్రధాని.. ప్రొపల్షన్ వ్యవస్థల డిజైన్, తయారీ కోసం కూడా భారత నైపుణ్యాలు, అవకాశాలను ఉపయోగించుకోవాలని కంపెనీని కోరారు. 'మేం పెద్ద కలలు కంటున్నాం. అంతకంటే పెద్ద పనులు చేస్తున్నాం. ఉత్తమ ఫలితాలను అందిస్తున్నాం'అని ప్రధాని పేర్కొన్నారు. సులభతర వ్యాపారానికి భారత్ ప్రాధాన్యం ఇస్తోందని మోదీ చెప్పారు.

**రక్షణ రంగంలోనూ 74 శాతం ఎఫ్‌డీఐ..**

ప్రైవేటు రంగానికి అవకాశంలేని రక్షణ వంటి రంగాల్లోనూ ఇప్పుడు 74 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)కు అనుమతిచ్చినట్లు ప్రధాని మోదీ తెలిపారు. అంతరిక్ష రంగంలోనూ కీలక విధానాన్ని అవలంబించినట్లు వెల్లడించారు. ఈ చర్యలు ప్రపంచానికి 'భారత్ పెట్టుబడులను స్వాగతిస్తుంది.. ఆవిష్కరణలను స్వాగతిస్తుంది'అనే స్పష్టమైన సందేశాన్ని పంపాయన్నారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకాలు అంతర్జాతీయ తయారీదారులను భారత్‌లో తయారీ వైపు ఆకర్షించాయని ప్రధాని చెప్పారు. తమ పాలనలో 40 వేలకుపైగా నిబంధనలను తగ్గించి జాతీయ ఏకగవాక్ష విధానం ద్వారా అనుమతులను మంజూరు చేస్తున్నట్లు వివరించారు. జీఎస్టీ సంస్కరణలు, ఫేస్‌లెస్ ట్యాక్స్ అసెస్‌మెంట్, కొత్త కార్మిక కోడ్‌లు, దివాలా కోడ్ వంటి చర్యల ఫలితంగా భారత్ ఇప్పుడు ప్రపంచ దేశాలకు చెందిన పెట్టుబడిదారులకు ఒక విశ్వసనీయ భాగస్వామిగా, ఒక ప్రధాన మార్కెట్‌గా, వేగంగా దూసుకుపోతున్న తయారీ కేంద్రంగా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.

**తెలంగాణ వృద్ధికి 'సఫ్రాన్'మైలురాయి: సీఎం రేవంత్‌రెడ్డి**

సఫ్రాన్ సంస్థ తమ కార్యకలాపాల విస్తరణకు తెలంగాణను ఎంచుకోవడం రాష్ట్ర వృద్ధికి ఒక మైలురాయి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. దేశంలో 'లీప్'ఇంజిన్‌ల తొలి ఎంఆర్‌వో కేంద్రం ఇదేనన్నారు. ఈ కేంద్రంలో వెయ్యి మంది సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లకు ఉపాధి లభిస్తుందన్నారు. ఇది రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలకు ఊతమిస్తుందని చెప్పారు. రఫేల్ యుద్ధ విమానాల్లో వినియోగించే ఎం88 సైనిక ఇంజిన్ల నిర్వహణ, మరమ్మతుల కోసం సఫ్రాన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్న మరో ఎంఆర్ఓకు శంకుస్థాపన చేసుకున్నామని సీఎం రేవంత్ వెల్లడించారు. భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. భారత్‌లోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా హైదరాబాద్ మారిందన్నారు. తమ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎంఎస్ఎంఈ విధానం దేశంలోనే అత్యుత్తమని చెప్పారు. సఫ్రాన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను తయారీ, పరిశోధన, అభివృద్ధి కోసం ఎంచుకున్నాయని సీఎం తెలిపారు. ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఎగుమతులు గత ఏడాది రెట్టింపు అయ్యాయని వ్యాఖ్యానించారు. 9 నెలల్లో రూ.30,742 కోట్లకు చేరుకున్నట్లు చెప్పారు, మొదటిసారిగా మన ఫార్మా ఎగుమతులను ఈ రంగం అధిగమించిందన్నారు. 100 ఐటీఐలను ఏటీఎస్‌లుగా మార్చామని, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ విమానాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెడుతుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న భారత్ ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రాష్ట్ర విజన్‌ను డిసెంబర్ 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌కు అందర్నీ ఆహ్వానిస్తున్నట్లు సీఎం తెలిపారు. బెంగళూరు%–%హైదరాబాద్‌ను డిఫెన్స్, ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పౌర విమానయాన శాఖ మంతి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, సఫ్రాన్ గ్రూప్ చైర్మన్ రాస్ మెకలెన్స్, సీఈవో, డైరెక్టర్ ఒలివర్ అండ్రీస్, ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ సీఈవో స్టీఫెన్ క్యూయల్, జీఎంఆర్ గ్రూప్ చైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# 18 బండి సంజయ్ .. సర్పంచ్ లకు భారీ నజరానా



**కరీంనగర్ :** ఎట్టకేలకు తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ బంపర్ ఆఫర్ ప్రకటించారు. తమ పార్టీ బలపరిచే సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే.. ఆ గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా రూ. 10 లక్షల ప్రోత్సాహక నిధులు ఇస్తానని ప్రకటించారు. తాను మాట ఇస్తే తప్పే ప్రసక్తే లేదని.. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏకగ్రీవ పంచాయతీలకు నిధులు ఇవ్వడంలో విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. నిధులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే కాబట్టి.. బీజేపీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరుణంలో.. రాజకీయ పార్టీలు పల్లె రాజకీయాలపై దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో కరీంనగర్ బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ బలపరిచే సర్పంచ్ అభ్యర్థులను గ్రామస్థులు ఏకగ్రీవంగా ఎన్నుకుంటే.. ఆ గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా రూ. 10 లక్షల ప్రోత్సాహక నిధులు ఇస్తానని ప్రకటించారు. తాను ఒక్కసారి మాట ఇస్తే తప్పే ప్రసక్తే లేదని.. ఈ నిధులను కేంద్రం తరపున అందిస్తానని స్పష్టం చేశారు.గ్రామాలకు నిధులు సమకూర్చేది, అభివృద్ధి చేసేది ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వమే అని ఆయన తేల్చిచెప్పారు. కేంద్రం నిధుల కోసమే ఈ ఎన్నికలు జరుగుతున్నాయని.. ఈ విషయాన్ని ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు రూ. 5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి.. మాట తప్పిందని విమర్శించారు. అంతకుముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నజరానాలు ప్రకటించి మోసం చేసిందని ఆరోపించారు. కాబట్టి.. ఆ రెండు పార్టీల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, పొరపాటు చేస్తే ఐదేళ్లు నరకయాతన తప్పదని ప్రజలను హెచ్చరించారు. ప్రజలను ఏకం చేసి.. గ్రామాభివృద్ధి వైపు దృష్టి సారించేలా ప్రోత్సహించడానికి ఈ ప్రోత్సాహక నిధులను ప్రకటించాలని నిర్ణయించినట్లు ఆయన వివరించారు.బండి సంజయ్ ఈ ప్రకటన చేయడానికి కొద్దిసేపటి ముందే రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ప్రధాన అధికారిణి రాణి కుముదిని గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ ప్రకటనతో రాష్ట్రంలో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ పోలింగ్ మూడు దశల్లో జరగనుంది. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11వ తేదీన ఉండగా.. నవంబర్ 27 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. డిసెంబర్ 14వ తేదీన రెండో విడత పోలింగ్ ఉండగా.. దీనికి నవంబర్ 30 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఇక చివరి దశ ఎన్నికల పోలింగ్ డిసెంబర్ 17వ తేదీన ఉండగా.. డిసెంబర్ 3 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 12,728 సర్పంచ్ స్థానాలకు.. 1,12,242 వార్డు స్థానాలకు ఈ ఎన్నికలు మూడు విడతల్లో జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో బండి సంజయ్ ప్రకటన.. పల్లెల్లో తమ మద్దతుదారులను గెలిపించుకోవడానికి బీజేపీ చేస్తున్న బలమైన ప్రయత్నంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ఆ జిల్లాలోని గ్రామాలకు మహర్దశ..

**వరంగల్ :** వరంగల్ జిల్లాలోని నెక్కొండ మేజర్ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా మార్చాలని తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మాజీ సర్పంచ్ సొంటిరెడ్డి యమునారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. నెక్కొండతో పాటు మరో ఐదు గ్రామ పంచాయితీలను (అమీన్‌పేట, గుండ్రపల్లి, పత్తిపాక, నెక్కొండ తండా, టీకే తండా) కలిపి కొత్త మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని కోరుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఆదేశాలతో నెక్కొండ ప్రజల అభివృద్ధి ఆకాంక్ష నెరవేరనుంది.రాష్ట్రంలో మరొక కొత్త మున్సిపాలిటీ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. వరంగల్ జిల్లాలోని కీలకమైన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా మార్చాలని తెలంగాణ హైకోర్టు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలతో నెక్కొండ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా ముందడుగు పడింది. నెక్కొండ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా గుర్తించాలని కోరుతూ మాజీ సర్పంచ్ సొంటిరెడ్డి యమునారెడ్డి హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. నెక్కొండ విస్తీర్ణం, జనాభా దృష్ట్యా దీనిని మున్సిపాలిటీగా మార్చాల్సిన అవసరం ఉందని పిటిషనర్ కోర్టుకు నివేదించారు. ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం.. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి రానున్న నేపథ్యంలో కీలక ఆదేశాలు ఇచ్చింది.మున్సిపాలిటీ ఏర్పాటుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే వెంటనే జారీ చేయాలని హైకోర్టు.. ప్రభుత్వాన్ని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖను స్పష్టం చేసింది. ఈ తాజా ఆదేశాలు నెక్కొండ ప్రాంతంలో పరిపాలనా సంస్కరణలకు, అభివృద్ధికి త్వరలోనే బాటలు వేసే అవకాశం ఉంది.నెక్కొండను మున్సిపాలిటీగా మార్చే ప్రక్రియలో ఆరు గ్రామ పంచాయితీలను కలపాలని పిటిషనర్ కోర్టుకు నివేదించారు. నెక్కొండతో పాటు అమీన్‌పేట, గుండ్రపల్లి, పత్తిపాక, నెక్కొండ తండా, టీకే తండా గ్రామ పంచాయితీలను కలిపి కొత్త మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని కోరారు. పిటిషనర్ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం..



ఈ ప్రాంతాన్ని మున్సిపాలిటీగా గుర్తించడానికి సానుకూలత వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని ఆదేశించింది.సాధారణంగా ఒక ప్రాంతం మున్సిపాలిటీగా మారాలంటే.. దానికి తగినంత జనాభా, ఆదాయ వనరులు, చుట్టుపక్కల ప్రాంతాలతో అనుసంధానం ఉండాలి. నెక్కొండ ఈ అర్హతలను కలిగి ఉండటంతోనే హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీగా మారడం వలన ఈ ప్రాంతాలకు పట్టణ స్థాయి మౌలిక వసతులు, అదనపు నిధులు, మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందుబాటులోకి వస్తాయి.హైకోర్టు ఆదేశాలతో నెక్కొండ ప్రజల ఆకాంక్షలు నెరవేరడం స్థానికంగా రాజకీయంగా ఒక విజయం. అయితే.. రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే ఈ ప్రక్రియను ఎంత వేగంగా పూర్తి చేస్తాయనేది ప్రస్తుతం కీలకంగా మారింది. ఈ చర్య, రాబోయే స్థానిక రాజకీయాలలో ఒక కీలక పరిణామంగా మారనుంది. మున్సిపాలిటీగా మారాక ఈ ప్రాంతం ముఖచిత్రం పూర్తిగా మారే అవకాశం ఉంది.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-మొదటిపేజీ తరువాయి

డిసెంబర్ 17న మూడవ విడత పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, పోలింగ్దశ, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు టి-పోల్ వెబ్ సైట్ లో నవీకరించాలని తెలిపారు. టి-పోల్ వెబ్ సైట్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు.పోలింగ్ క్రేంద్రాల జాబితా, డిజిటల్ వివరాలను టి పోల్ లో నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో లైట్, పవర్, ర్యాంప్, ఫర్నిచర్, భద్రతను చూసుకోవాలని,2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు మండల కేంద్రాలో ఉండాలని, ఒట్ల లెక్కింపు కొరకు స్ట్రాంగ్ రూంలను 3 రోజుల ముందుగా సిద్ధం చేసుకోని ఏర్పాట్లను పర్యవేక్షించుకోవాలని సూచించారు. నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని. పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయకుండా సెక్షన్ 216 టిపిఆర్ చట్టం కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి, ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటీ, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీల లో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు.

## ప్రధాని మోదీని, కేంద్ర మంత్రులను ఆహ్వానించాలి

-మొదటిపేజీ తరువాయి

ఆహ్వానితులకు అనుగుణంగా ఎక్కడా లోటు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. సమ్మిట్‌లో పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకునే విషయంలో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. ఇప్పటికే 2600 మందికి గ్లోబల్ సమ్మిట్ ఆహ్వానాన్ని అందించామని సీఎంకు తెలిపారు అధికారులు. సమ్మిట్ లో స్టాల్స్ ఏర్పాటుకు సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఇన్ఫ్రా స్ట్రక్చర్, సంక్షేమం, ఇండస్ట్రీ, వైద్యంతో పాటు వివిధ విభాగాలకు చెందిన స్టాల్స్ ఏర్పాటు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్ సూచించగా, ప్లీనరీలో విభాగాల వారీగా వివిధ అంశాలపై మాట్లాడేందుకు వక్తలకు సంబంధించిన పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలని, టైమ్ నిడివి ముందుగానే నిర్ణయించాలని సీఎం రేవంత్ సూచించారు. ఈవెంట్స్ వారీగా ఒక్కో ఈవెంట్ కు ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారిని బాధ్యుడిగా నియమించాలన్న సీఎం.. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేలా డ్రోన్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. నెలాఖరులోగా గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన అన్ని డిజైన్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

రామచందర్ రావు అన్నారు .ఏ ముఖం పెట్టుకుని ఎన్నికల్లో పోటీ: గత రెండు సంవత్సరాలలో పంచాయితీలను పూర్తిగా నిర్వీర్యం చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకొని ఎన్నికల్లో పోటీ చేస్తుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. మీడియాతో మాట్లాడిన ఆయన స్థానిక సం స్థల ఎన్నికల్లో కార్యాచరణను రూపొందించడంపై ఇవాళ సమావేశం నిర్వహించామన్నారు. గ్రామ పంచాయతీలన్ని దివాళా తీసే పరిస్థితికి బీఆర్ఎస్ తీసుకువస్తే దాన్ని కొనసాగించింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. రైతు వేదికలు, హరితహారం, శ్మశానవాటికలు ఏవి కట్టినా అవన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులేనన్నారు. ఏ పని కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా కేటాయించలేదన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు కూడా డైవర్ట్ చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ దేనన్నారు. గ్రామీణ పేదలను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నాయని ధ్వజమెత్తారు.కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని తేలిపోయింది:కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని తేలిపోయిందని బీసీలను ఏ రకంగా మోసం చేయాలని నూటికి నూరు శాతం కాంగ్రెస్ మోసం చేసిందని కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. మహిళలకు పండగలకు చీరలను పెడతారు. కానీ ఇవాళ రాష్ట్రంలో తద్దినాలకు చీరలను పంచిపెడుతున్న పరిస్థితి కనిపిస్తోందని విమర్శించారు. రెండు బతుకమ్మ పండగలు పోయినా ఇవ్వని చీరలు గ్రామపంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందనగా హడావుడిగా పంపిణీ ప్రారంభించారని ఆరోపించారు. ఎలక్షన్స్ ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో వెంటనే చీరలు పంచుతూ మున్సిపాలిటిల్లో మాత్రం పంచడం లేదని ఇదంతా ఎన్నికల కోసమే చేస్తున్నారని అర్థం అవుతోందన్నారు. చీరలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పంపిణీ చేస్తున్నారని ఈ చీరలకు నిధులు ప్రభుత్వం నుంచి కేటాయించారా లేక గాంధీ భవన్ నుంచి కేటాయించారా అని నిలదీశారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏం చేసినా ఒక మిషన్ ఉంటుంది.. అదే 'కమీషన్':

హైదరాబాద్




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏదైనా చేస్తే అందులో ఒక మిషన్ ఉంటుందని, అదే 'కమీషన్' అని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రూ.50 వేల కోట్ల పవర్ స్కామ్‌కు తెరలేపిందని ఆరోపించారు. ఇందులో పవర్ ప్లాంట్ల ఏర్పాటుతో 30, 40 శాతం కమీషన్లు తీసుకునేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. కమీషన్లు ఎలా కొల్లగొట్టాలని మాత్రమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచన చేస్తోందని విమర్శించారు. వాటాల పంపిణీ విషయంలో మంత్రులు ఘర్షణ పడుతున్నారని వ్యాఖ్యానించారు. మంత్రుల కుటుంబ సభ్యులే బయటకు వచ్చి వాటాల అంశంపై మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అరాచకాలకు కేంద్రంగా కాంగ్రెస్ ప్రభుత్వం మారుస్తోందని అన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి ఆర్ అంబేద్కర్ కి ఘననివాళులు**

**జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీపూజా**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు) నవంబరు 26 : భారత రాజ్యాంగ దినోత్సవం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఘనంగా జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి ఆర్ అంబేద్కర్ కి జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి,జిల్లా రెవెన్యూ అధికారి, తాహిసీల్దార్స్, డిప్యూటీ తహసీల్దార్స్, రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ ఇతర జిల్లా అధికారులు, వివిధ కార్యాలయ సిబ్బంది తో కలసి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి నివాళులర్పించిన ఇంచార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ. కలెక్టరేట్ సమావేశ మందిరంలో కార్యాలయ సిబ్బంది, అధికారులందరితో ప్రతిజ్ఞ నిర్వహించారు. భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనలలో స్వేచ్ఛను, అంతస్తు (హెూదా)లోను, అవకాశములోను సమానత్వమును చేకూర్చుటకు మరియు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాతి ఐక్యతను మరియు అఖండతను తప్పక సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుటకు సత్యనిష్టాపూర్వకముగా తీర్మానించుకొని 26 నవంబరు 1949న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ కే సాహిత్, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్,, డివిజనల్ రెవెన్యూ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు, కలెక్టరేట్ ఏఓ, కలెక్టరేట్ వివిధ విభాగల సిబ్బంది,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హుకుంపేట మండలంలో కట్టుదిట్టమైన వాహన తనిఖీలు

**ప్రజల భద్రతకే ప్రాధాన్యం ౹ పోలీసులు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** హుకుంపేట, కొంతిలి పంచాయతీ: అరకు నుంచిపాడేరు వెళ్ళే కొంతిలి (గొడ్డుబోస్సు.) ప్రధాన రహదారిపై ఈరోజు హుకుంపేట పోలీసు శాఖ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో వాహన తనిఖీలు నిర్వహించారు. రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ, వాహనదారుల్లో నియమ నిబంధనలపై అవగాహన పెంపు దృష్ట్యా చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవ్‌ను హుకుంపేట సీఐ ఎస్. సన్యాసినాయుడు ఆదేశాలతో ఎస్ఐ సూర్యనారాయణ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ మహేష్ నేతృత్వంలో పోలీసులు వాహనాలను ఆపి పత్రాలు పరిశీలిస్తూ, హెల్మెట్ లేకుండా ప్రయాణించే ద్విచక్రవాహనదారులపై ప్రత్యేక దృష్టి సారించారు.రోడ్డు నియమాల ఉల్లంఘనపై కఠిన చర్యలు పోలీసు అధికారులు మాట్లాడుతూ "జీవిత రక్షణ కోసం హెల్మెట్ ధరించడం తప్పనిసరి. చట్టపరమైన పత్రాలు లేని వాహనదారులపై ఎలాంటి రాజీ ఉండదు," అని కఠినంగా హెచ్చరించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ వాలిడ్ లైసెన్స్, ఆర్ సి,ఇన్సూరెన్స్, ప్యాల్యూషన్ సర్టిఫికేట్, హెల్మెట్‌జి వంటి అవసరమైన భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. యువతలో





నిర్లక్ష్య డ్రైవింగ్‌పై పోలీసులు ఆందోళన తనిఖీల సందర్భంగా యువతలో పెరుగుతున్న నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాల పట్ల నిర్లక్ష్యం, హెల్మెట్ వినియోగంలో లోపాలు పోలీసుల దృష్టికి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదాలను తగ్గించాలంటే రోడ్డు నియమాలు పాటించడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రత్యేక డ్రైవ్‌లు ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ఇటువంటి తనిఖీలు నిరంతరంగా కొనసాగనున్నట్లు పోలీసు శాఖ వెల్లడించింది. వసరమైతే మరింత కఠిన చర్యలు కూడా తీసుకుంటామని అధికారులు తెలిపారు. "ప్రజల భద్రతే మా తొలి కర్తవ్యము" ౹ హుకుంపేట పోలీసులు ప్రమాదాలను అరికట్టడం, నిబంధనలు కచ్చితంగా అమలు చేయడం తమ ప్రధాన బాధ్యతగా పేర్కొన్న





అధికారులు, ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

# అన్నదాత సుఖీభవ రెండో విడత జమ

# రైతులతో పొలాలలో పర్యటించిన మాజీ మంత్రి,

**గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అరకు పార్లమెంట్ పరిధిలో మాజీ మంత్రి, గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. అనంతగిరి మండలం ఎగువశోభ పంచాయతీ బీసుపురం గ్రామంలో మండల అధ్యక్షులు సుబ్బారావు ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి రైతుల సమస్యలు, సూచనలను నేరుగా తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా గ్రామంలోని పలు పొలాలను సందర్శించి పంట పరిస్థితులను పరిశీలించారు. రైతులు సాగు ఖర్చుల పెరుగుదల, వర్షాభావం, ఎరువుల కొరత, నీటి సమస్యలు వంటి అంశాలను వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ..."రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుతున్నాయి. అన్నదాత సుఖీభవ రెండో విడత డబ్బులు రైతుల ఖాతాలలో జమ అవుతున్నాయి. ప్రతి అర్హుడికి సకాలంలో లబ్ధి అందేలా చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం



తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. పంట బీమా, నాణ్యమైన విత్తనాలు, సకాలంలో ఎరువుల అందుబాటు, సాగునీటి వనరుల అభివృద్ధి, పంటలకు ఎంఎస్పి,హామీ, రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎపిఓ,) బలోపేతం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామంలో రహదారులు, సాగునీటి సౌకర్యాలు, కోత యంత్రాల అందుబాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక నాయకులతో ప్రత్యేకంగా చర్చించారు. కార్యక్రమానికి హాజరైన రైతులు తమ సమస్యలను ప్రభుత్వం వరకు నేరుగా చేరవేసే అవకాశం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. త్వరలోనే మరిన్ని రైతు అనుకూల చర్యలు చేపట్టి మీ అభివృద్ధికి



సీఎం గారు అండగా నిలుస్తారని మాజీ మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి నరేంద్ర మాజీ మండల అధ్యక్షులు బుజ్జి బాబు మాజీ ప్రధాన ఆనందరావు స్టేట్ లేబర్ బోర్డు డైరెక్టర్ జోగులు మాజీ క్లస్టర్ ఇంచార్జిలు నిర్మల రమేష్ మాజీ యూనిట్ ఇంచార్జెస్ లక్ష్మణ్రావు సుందరరావు దేముడు డేవిడ్ హరి గ్రామ అధ్యక్షుడు శ్యామ్ మాజీ సర్పంచ్ పూర్ణ మాజీ ఎంపీటీసీ కొండమ్మ గణేష్ కామేష్ అప్పలరాజు జనసేన మండల అధ్యక్షులు మురళి అగ్రికల్చర్ అధికారులు సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

# లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు లో జనగామ జిల్లా టైక్వాండో విద్యార్థులకు చోటు

**సామాన్యుడి అస్త్రం జనగామ**హైదరాబాద్లో సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన విజన్ మాస్టర్ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో లింకా బుక్ ఆఫ్ రికార్డ్ కిక్స్ చాలెంజ్ నిర్వహించడం జరిగింది. ఇందులో సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గతంలో నమోదైన రికార్డును బద్దలు కొట్టారు గతంలో 7,86,000 కిక్స్ ఉన్న రికార్డుని బ్రేక్ చేసి కొత్తగా 8,56,400 కిక్స్ నమోదు చేసి ప్రపంచ రికార్డు సాధించారు. ముఖ్యఅతిథిగా 25 టైమ్స్ గిన్నిస్ వరల్డ్ రికార్డు హెూల్డర్ టైక్వాండో గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి పాల్గొని రికార్డు చేస్తున్న విద్యార్థులకి శుభాకాంక్షలు తెలియజేశారు టైక్వాండో మాస్టర్ అబ్బాస్ మాట్లాడుతూ ఇప్పటివరకు జనగామలో ఇండివిజల్ వరల్డ్ రికార్డ్స్ చాలా చేశాము ఈసారి గ్రూప్ రికార్డు చేయడం జరిగింది, హైదరాబాద్ లో లింకా బుక్ ఆఫ్ రికార్డు లో మాకు అవకాశం కల్పించిన మాస్టర్ విట్టల్ కి ధన్యవాదాలు అని తెలియజేశారు. జనగామ కు చెందిన టైక్వాండో స్టూడెంట్స్ పాల్గొని రికార్డులో పేరు నమోదు చేసుకున్నారు. పాల్గొన్నవారు వారి యొక్క పేర్లు. మాస్టర్ ఎండి.అబ్బాస్, బానోతు రుద్ర, సిహెచ్ అనూష, మెరుగు క్రాంతి కుమార్, ఎండి.అబ్రార్ అన్సర్, బానోతు సంతోష్ కుమార్, మనహ ఉల్జియా, మహెక్ ఉల్జియ, ఫరహానా,కొప్పుల దేవాన్ష్, పంగ సుప్రియ, శ్రీయాంశ్ , దామెర రోహిత్, విశ్వనాథ్ శివాని, గొల్ల ఉదయ్ కిరణ్, బాశెట్టి వైవిగ్న పాల్గొని రికార్డు చేసి వాళ్ళ యొక్క పేరు రికార్డును నమోదు చేసుకున్నారు మాకు సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు





## కుంజ శ్రీను పై దాడి చేసిన వారిపై తక్షణమే చర్య తీసుకోవాలి.

**క్వారీలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి**

**ఆదివాసి సేన జిల్లా కమిటీ అల్లూరి సీతారామరాజు జిల్లా లి**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు కుంజ శ్రీను పై జరిగిన దాడిని ఆదివాసీ సేన సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఆదివాసి సేనసంఘం జిల్లా కార్యదర్శి చుంచు రాజబాబు మాట్లాడుతూ క్వారీ విషయమై గత కొంతకాలంగా వివాదం నెలకొని ఉందని అట్టి విషయాన్నిఅధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఇప్పటివరకు అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోవడం దారుణమని దీనిని ఆసరాగా చేసుకున్నటు వంటి గుత్తేదారులు అక్రమాలను ప్రశ్నిస్తున్నటువంటి ఆదివాసి నాయకుని పై దాడికి ప్లాన్ చేసి ఆదివాసీలనే దాడి చేయించే విధంగా చేసి భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని అన్నారు. ఫిఫ్త్ మరియు సిక్స్త్ షెడ్యూల్ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఆదివాసి చట్టాలను అధికారులే తుంగలో తొక్కి చర్యలు తీసుకోకుండా ఉండడం వల్లే నేడు ఆ గ్రామంలో గొడవలు సృష్టించబడుతున్నాయని తక్షణమే అధికారులు స్పందించి క్వారీ అక్రమాల విషయంపై సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్య పరిష్కరించవలసినటువంటి అధికారుల ఉదాసీన వైఖరి వలననే నేడు సమస్య లు వస్తున్నాయని వెంటనే దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని దాడి చేసినటువంటి వారిని కఠినంగా శిక్షించాలని పత్రికా ప్రకటనలో కోరడమైనది.

## రెవిన్యూ సదస్సు, గ్రామం సభలలో వచ్చిన ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజా**





**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** పాడేరు,నవంబరు. 26:- గ్రామ సభలో, రెవెన్యూ సదస్సులలో వచ్చిన ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజా, సహాయ కలెక్టర్ సాహిత్ తో కలిసి బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ కి సంబంధించిన రెవిన్యూ సమస్యలపై మండల తహసీల్దార్స్, డిప్యూటీ తహసీల్దార్స్, రెవిన్యూ ఇన్స్పెక్టర్స్ తో సమావేశం నిర్వహించారు. ఆయా మండలాలలో జరిగిన గ్రామం సభలు, రెవిన్యూ సదస్సు లలో వచ్చిన భూ సమస్యలు,రీ సర్వే, కుల ధ్రువ సర్టిఫికెట్లు జారీ, కుటుంబ, ఇతర సమస్యల పై వచ్చిన ఫిర్యాదులను పిటిషన్ దారునితో మాట్లాడి సమస్యను వివరించి పరిష్కరించాలి. తాహిసీల్దార్ పరిధిలో కాలేజీ, స్కూల్ పిల్లలకు సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రాలు, పంచనామా సర్టిఫికెట్స్ ఏ ఇతర సర్టిఫికెట్స్ పెండింగ్ లేకుండా సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. తమ పరిధిలో పరిష్కారము కాని ఫిర్యాదుదారుని సమస్యలు జాయింట్ కలెక్టర్, ఆర్డిఓలకు తెలియజేసి పరిష్కరించి సమస్య వెబ్సైట్ పోర్టర్ లో నమోదైన సంఖ్య లేకుండా చూడాలన్నారు. పి జి ఆర్ ఎస్ గ్రీవెన్స్ పోర్టర్ లో పిటిషన్లు పునరావృతం జరగకుండా వచ్చిన పిటిషన్స్ ను చదివి అవగాహన తెచ్చుకుని పిటిషన్ దారానికి పరిష్కారం చూపాలన్నారు. ఈ సమావేశం లో రెవెన్యూ డివిజనల్ అధికారి విఎస్ లోకేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి అంబేద్కర్ రెవిన్యూ సిబ్బంది పాల్గున్నారు.

## జనగామ అమ్మ క్యాంటీన్



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద మహా అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించిన కోయల్కార్ కిరణ్ కుమార్ తల్లి మీరాబాయి అన్న సమర్పణ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు కోయల్కర్ కిరణ్ కుమార్ జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన నిరుపేద ప్రజలకు మహా అన్న సమర్పణ నిర్వహించి మానవత్వం చాటుకున్నారు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భాగస్వాములై ఆదర్శంగా నిలిచారు ప్రతి ఒక్కరు సందర్భం ఏదైనా కానీ పెళ్లి రోజు పుట్టినరోజు ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చే విధంగా నిరాశ్రయులకు అనాధలకు నిరుపేద కుటుంబాలకు అండగా భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు వారి వారి గ్రామస్థాయి మండల స్థాయి నియోజకవర్గస్థాయిలో ప్రజలు యువత ఒకే తాటిపై వచ్చి ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్, బింగి నరసింహులు ,ఎండి అఫ్రోజ్, ఎండి యాకూబ్, చందు ,బంటి, పల్లె హరీష్, గోల్కొండ శ్రీను, ఎండి అజిత్, తదితరులు పాల్గొన్నారు

# హుకుంపేటఉప్ప పీహెచ్‌సీల్లో అకస్మిక తనిఖీలు

హుకుంపేట, 26 నవంబర్ 2025

**వైద్యసేవల నాణ్యతపై కఠిన హెచ్చరికలు చేసిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి**






**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండల పరిధిలోని హుకుంపేట మరియు ఉప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి. కృష్ణమూర్తి నాయక్ గారు మంగళవారం అనూహ్యంగా పరిశీలించారు. వైద్యసేవల అందుబాటు, రోగులపై వైద్య సిబ్బంది స్పందన, పరిశుభ్రతులన్నింటిపై విస్తృతంగా సమీక్ష జరిపి పలు సూచనలు చేశారు. హుకుంపేట పీహెచ్‌సీలో లోపాలపై అధికారులు ఆగ్రహం ముందుగా హుకుంపేట పీహెచ్‌సీని సందర్శించిన డా.నాయక్ రోగులకు అందిస్తున్న చికిత్సలు, గ్రామాలలో వ్యాపిస్తున్న రోగాల స్వరూపం, క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు గురించి నేరుగా రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. ప్రసూతి వార్డు, సాధారణ వార్డులను పరిశీలించగా పరిశుభ్రత లోపించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. “పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే ఇన్‌ఫెక్షన్ల ప్రమాదం మరింత పెరుగుతుంది. వెంటనే శుభ్రత చర్యలు తీసుకోవాలి” అని సిబ్బందిని కఠినంగా హెచ్చరించారు. అలాగే కాలం చెల్లిన మందులు, పేరుకుపోయిన వ్యర్థాలు గుర్తించి, వాటిని ప్రత్యేక ప్రదేశంలోనే భద్రపరచి శాస్త్రీయంగా ఖననం చేయాలని ఆదేశించారు. గర్భిణీల సురక్షిత ప్రసవం ప్రత్యేక ఆదేశాలు పి.హెచ్.సి పరిధిలోని గర్భిణీల సురక్షిత ప్రసవంపై డా. నాయక్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయన ఆదేశాలు: ప్రసవ తేదీకి వారం ముందే హుకుంపేట గర్భిణీ వసతిగృహానికి తరలించాలని, సుఖప్రసవం కేవలం వైద్యాధికారి పర్యవేక్షణలోనే జరగాలని, తల్లిపాలు, పౌష్టికాహారం, వ్యాధినిరోధక టీకాలపై ముమ్మర అవగాహన కల్పించాలని సూచించారు. మలేరియా డయేరియా టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులపై అప్రమత్తత ల్యాబ్ పరిశీలన సందర్భంగా రోజువారీగా నిర్వహించే రక్తపరీక్షల రికార్డులు, ఇప్పటివరకు నమోదైన మలేరియా కేసులు, అందించిన చికిత్సలు అన్నిటినీ సమీక్షించారు. మలేరియా, డయేరియా, టైఫాయిడ్, కుక్కకాటు పాముకాటు వంటి అత్యవసర పరిస్థితులకు కావలసిన మందులు, వ్యాక్సిన్లు ఏ కొరత లేకుండా నిల్వలో ఉండాలని ఆదేశించారు. ఉప్ప పీహెచ్‌సీలో కూడా విస్తృత సమీక్ష అనంతరం ఉప్ప పీహెచ్‌సీని సందర్శించి అన్ని వార్డులు, ప్రసూతి గదులను పరిశీలించారు. ముఖ్య సూచనలు: గర్భిణీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, ప్రసూతి తేదీ సమీపంలో ఉన్న గర్భిణీలను బర్త్ వెయిటింగ్ హోమ్స్ కు ముందుగా తరలించాలని, అత్యవసర రవాణా కోసం 108, ఐటిడిఏ అంబులెన్స్, ఫీడర్ అంబులెన్స్‌లను వినియోగించాలని సూచించారు. రికార్డులు, మందుల నిల్వలపై కూడా విపుల పరిశీలన జరిగింది. శీతాకాల న్యూమోనియా నియంత్రణకు భారీ ప్రణాళిక డా.నాయక్ శీతాకాలంలో న్యూమోనియా వ్యాప్తి అవకాశాలను ప్రస్తావించి తల్లిదండ్రులకు, గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. న్యూమోనియా ప్రధాన లక్షణాలు: దగ్గుజి శ్వాసలో ఇబ్బంది ఛాతీ నొప్పి పిల్లల్లో మగత, ఆకలి లేకపోవడం ఈ లక్షణాలు కనిపించే శిశువులను తక్షణమే గుర్తించి చికిత్స అందించాలి అని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి2026 వరకు ఏఎన్ఎంలు, సి.హెచ్.ఓలు, ఆశా వర్కర్లు తో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి ఇంటింటికి వెళ్లి శిశువుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించేలా సూచించారు. “రోగులు ఇంట్లో వేచి ఉండకూడదు వైద్యం అందక మరణిస్తే సహించేది లేదు” రోగులు, చిన్న పిల్లలు ఆసుపత్రులకు రాక ఆలస్యమైతే ప్రాణనష్టం జరుగుతుం దని హెచ్చరించారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి రోగిని గుర్తించి అవసరమైతే ఉన్నతాసుపత్రులకు వెంటనే తరలించాలని ఆదేశించారు. పనిలో నిర్లక్ష్యం కనబరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. బాకూరు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం తనిఖీ ఉప్ప పీహెచ్‌సీ పరిధిలోని బాకూరు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని కూడా పరిశీలించారు. రోగ నిర్ధారణ పరీక్షలు, మందుల అందుబాటు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పనితీరు పై సమీక్ష జరిపారు. తనిఖీల్లో పాల్గొన్నవారు ఈ కార్యక్రమం లో డా. జి. సౌజన్య, డా. జె. అచ్యుత్, సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమాభివందనాలు






**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట :** బూజునూరులో ‘రాజగృహం’లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం నిరుపేద విద్యార్థులకు సైకిళ్లు నీటి బాటిళ్లు పంపిణీ బూజునూరు, 26 నవంబర్ 2025: బూజునూరు గ్రామంలో సరిగొమ్ముల హరిప్రసాద్ ఆధ్వర్యంలో తొలిసారిగా రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల కోసం వనరుల కేంద్రంగా, గ్రంథాలయంగా రూపుదిద్దుకుంటున్న ఆయన నివాసం ‘రాజగృహం’ ఈ వేడుకలకు వేదికైంది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు సైకిళ్లు, నీటి బాటిళ్లు పంపిణీ చేశారు. రాజ్యాంగం వెనుకబడిన వర్గాలకు ఇచ్చిన హక్కులు, శక్తి, విముక్తిని గుర్తుచేసుకుంటూ హరిప్రసాద్ మాట్లాడుతూ, “మన సమాజాన్ని ముందుకు తీసుకెళ్లేది ప్రజలే. ఓటు మన అస్త్రం. మార్పు కోసం మనందరం ఏకమవ్వాలి” అని పిలుపునిచ్చారు. రిటైర్డ్ టీచర్ గరిగ చంద్రయ్య మాట్లాడుతూ, “గ్రామ చరిత్రలో ఇలాంటి కార్యక్రమం ఇదే మొదటిసారి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పిన ‘సమాజానికి తిరిగి చెల్లించండి’ భావాన్ని హరిప్రసాద్ ఆచరణలో చూపిస్తున్నారు” అని అభినందించారు. దళితరత్న సరిగొమ్ముల మనోహర్ మాట్లాడుతూ, “అమెరికాలో సుఖజీవితం వదిలి గ్రామాభివృద్ధికి, సామాజికఆర్థిక మార్పు కోసం తిరిగి వచ్చిన హరిప్రసాద్ సేవాభావం అభినందనీయం” అని తెలిపారు. గ్రామంలో సామాజిక బాధ్యత, చైతన్యం పెంచే దిశగా తీసుకున్న ఈ కార్యక్రమం గ్రామానికి కొత్త దిశని చూపుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సరిగొమ్ముల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ సరిగొమ్ముల నాగరాజు, మురళి, లక్ష్మణ్, ఇల్లందులో సదానందం, సోమిడి చేరాలు, పాస్టర్ బాలరాజు, హమాలీ కార్మికులు సహా గ్రామస్తులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు



**జగిత్యాల :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పూర్తి శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. బుధవారం రోజున కలెక్టరేట్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిప్యూటి ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 విడుతలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ నిన్న సాయంత్రం ప్రెస్ రిలీజ్ చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీలలో పొలిటికల్ పార్టీలకు సంబంధించిన ఫోటోలను, పోస్టర్లను వెంటనే తీసివేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడుతలో కోరుట్ల నియోజకవర్గంలోని 4 మండలాలు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల, మెట్ పల్లి, వేములవాడ నియోజకవర్గంలోని 3 మండలాలు మేడిపల్లి, కథలాపూర్, భీమారం×ఫేజ్-1 లో మొత్తం 122 గ్రామాలలోని 1172 వార్డులకు డిసెంబర్ 11 న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండవ విడుతలో జగిత్యాల నియోజకవర్గంలోని 5 జగిత్యాల, జగిత్యాల రూరల్, రాయి కల్, సారంగాపూర్, బీర్పూర్, చొప్పదండి నియోజకవర్గంలో 2 మండలాలు మల్యాల, కొడిమ్యాల×ఫేజ్-2 లో 144 గ్రామలలోని 1276 వార్డులకు డిసెంబర్ 14 న ఎన్నికల నిర్వహణ ..మూడవ విడుతలో ధర్మపురి నియోజకవర్గంలోని 6 మండలాలు ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి, వెల్గటూర్, గొల్లపల్లి, పెగడపల్లి× లకు సంబంధించి ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫేజ్-3 లో 119 గ్రామంలోని 1088 వార్డులకు డిసెంబర్ 17 ఎన్నికల నిర్వహణ ..3 నుండి 4 గ్రామ పంచాయతీలకు కలిపి క్లస్టర్ల వారీగా ఒక ఆర్వో, ఏఆర్వోలను నియమించామని, ఇందుకు సంబంధించి ఆర్వోలకు, ఏఆర్వోలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించి సిసి టీవి పర్యవేక్షణలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 6,07,263 ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 2,89,702 కాగా, మహిళలు 3,17,552 కాగా ఇతరులు 9 మంది ఉన్నారని కలెక్టర్ వివరించారు. మొదటి విడుతలో నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు మూడు రోజుల పాటు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని ఏర్పాటు చేస్తామని చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షిస్తారని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపథ్యంలో డబ్బులు, మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూగ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు ఎన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదే విధంగా 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 5 చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని తనిఖీలు నిర్వహించే నేపథ్యంలో డబ్బులు, మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పోస్టర్లను రవాణా చేసే సమయంలో తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జనగామ జిల్లా కన్వీనర్ కో కన్వీనర్ గా ఈగం శ్రీనివాస్, యాసారపు కరుణాకర్ నియామకం




**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా కేంద్రం లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జనగామ జిల్లా సమీక్ష సమావేశం లో జరిగినది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ అందే బీరన్న జనగామ జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ గా ఈగం శ్రీనివాస్ మరియు యాసారపు కరుణాకర్ ల ను ఎన్నుకోవడం జరిగింది. బొమ్మిషెట్టి యాకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడిన బీరన్నా తెలంగాణ లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి అభ్యర్థులను బరిలో నిలిపి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి ఆశయ సాధన కోసం ప్రజలు పార్టీ కి మద్దతు ఇవ్వాలని కోరడం జరిగింది

## జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు ఆశయం పై కరపత్రాన్ని ఆవిష్కరించారు



**సామాన్యుడి అస్త్రం జనగామ** ప్రిస్టన్ ఇన్స్టిట్యూట్ కరస్పాండెంట్ బక్క ప్రవీణ్ కుమార్ నీ కలిసిన జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్ టీం ప్రతినిధులు కలిసి జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు గత తొమ్మిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న క్రమంలో జనగామ అమ్మ క్యాంటీన్ అన్న సమర్పణ కార్యక్రమానికి ప్రిస్టన్ ఇన్స్టిట్యూట్ కరస్పాండెంట్ బక ప్రవీణ్ కుమార్ కి మరియు విద్యార్థిని విద్యార్థులకు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో నిస్వార్థమైన అనాథలకు అభాగ్యులకు నిరుపేద కుటుంబాలకు భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా తమ వంతు సహకారం అందించాలని కోరారు ఈ సందర్భంగా ప్రిస్టన్ ఇన్స్టిట్యూట్ కరస్పాండెంట్ బక్క ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో యువతను సన్మార్గంలో తీసుకు వెళ్తూ జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నేటి యువతకు ఆదర్శమని కచ్చితంగా తమవంతు సహకారం ఎల్లవేళలా అందిస్తామని తెలియజేశారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ కరపత్రాన్ని ఆవిష్కరించారు అనంతరం ఏబీవీ జూనియర్ కాలేజ్ నెహ్రూ పార్క్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఏబీవీ కాలేజ్ యజమాన్యం కనకరాజ్ నరేంద్ర కాలేజీ యజమాన్యం విద్యార్థులు తో అమ్మ ఫౌండేషన్ కరపత్రాన్ని ఆవిష్కరించి అమ్మ ఫౌండేషన్ ఆలోచన తెలియజేయడం జరిగింది అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్, బింగి నరసింహులు ,ఎండి అప్రోచ్, ఎండి యాకూబ్, చందు ,బంటి, పల్లె హరీష్, గోల్కొండ శ్రీను, ఎండి అజిత్, తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా మేడిపల్లి సత్యం

**హుజురాబాద్ ఇంచార్జ్ ప్రణవ్ బాబు నేతృత్వంలో శుభాకాంక్షలు శాలువా సత్కారం**



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట:** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నీ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం కి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. పార్టీ బలోపేతానికి, నియోజకవర్గ అభివృద్ధికి కలసికట్టుగా పని చేస్తామని నాయకులు ఈ సందర్భం గా పేర్కొన్నారు. కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమనేని పరుశరామారావు, పీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి, దేవస్థాన మాజీ చైర్మన్ దేశిని కోటి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూదరి రేణుక, శివకుమార్ గౌడ్, ప్రణయ్, శ్యామ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు

## బీసీల హక్కులపై కుట్ర

**రాజ్యాంగాన్ని కాలరాస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం**

**జీవో 46 పేరిట బీసీ రిజర్వేషన్ల హత్య**

**మహిళలకు కూడా ఘోర అన్యాయం**

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో బీసీలు మరియు మహిళల హక్కులను క్రమపద్ధతిగా హరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బహిరంగంగా కుట్రకు పాల్పడుతుండటాన్ని బీ ఆర్ ఎస్ తీవ్రంగా ఖండిస్తోందని మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి అన్నారు. కులగణన పేరిట సుమారు రూ.200 కోట్లు ప్రజాధనాన్ని ఖర్చు పెట్టి, బుసాని వెంకటేశ్వర్లు కమిషన్, జస్టిస్ సుదర్శన్ రెడ్డి కమిషన్ అంటూ బూటకపు కమిటీల పేరుతో రెండు సంవత్సరాలు ప్రజలను మభ్యపెట్టిన ప్రభుత్వం, చివరికి జీవో .46ను తెచ్చి బీసీలకు రావాల్సిన రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లను కత్తిరించింది. ఈ జీవో ఆధారంగా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని పూర్తిగా ప్రభుత్వానికి లోబడి పనిచేసే సంస్థగా మార్చి, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ను ప్రకటించడం అత్యంత ప్రమాదకర పరిణామమని అన్నారు. మహిళలకు కూడా అన్యాయం మహిళా రిజర్వేషన్లు కూడా ఏ జిల్లాలో, ఏ మండలంలో, ఏ గ్రామ పంచాయతీలోనూ 50% దాటని విధంగా కేటాయించడం ద్వారా మహిళా శక్తిని అపహాస్యానికి గురి చేయడమే .

## సంపాదకీయం

# సేవానిరతికి ప్రతిరూపం

భారతదేశ చరిత్రలో మహిళా నేతలు పోషించిన పాత్ర విశిష్టమైనది. సంఘ సేవ చేసేవారు ఎంతో మంది ఉండవచ్చు. కాని సంఘ సేవే పరమావధి గా తమ జీవితాలను అంకితం చేసే వారు బహు అరుదుగా ఉంటారు. ఆలాంటి త్యాగ మూర్తులలో అగ్ర భాగాన నిలుస్తారు కంచర్ల సుగుణమణి. ఆమె ప్రముఖ సంఘ సేవకురాలు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ కు అసలు సిసలైన అనుచరురాలిగా ఆమె సుప్రసిద్ధు రాలు. ఆమె 1919, నవంబర్ 27వ తేదీన కాకినాడలో గురుజు వెంకటస్వామి, సూర్యనారా యణమ్మ దంపతులకు జన్మించారు. ఆ రోజులలోనే ఈమె మగపిల్లలతో సమానంగా మహా రాజా కాలేజీలో డిగ్రీ చదివారు. చిన్నప్పటినుండి మంచి వాతా వరణంలో పెరగడంవల్ల ఆమెకు సేవాభావం అలవడింది. ఆమె వివాహం గాంధేయవాది కంచర్ల భూషణంతో జరిగింది. ఆ రోజుల్లోనే కట్నకానుకలు వద్దని, చదువు, సంస్కారం వున్న అమ్మాయి కావాలని కంచర్ల భూషణం ఆమెను వివాహం చేసుకున్నారు. ఆమె చదువుకునే రోజులలోనే భూకంపాలు, వరదలు, ఉప్పెనలు వచ్చినప్పుడు, ఇంటింటికీ వెళ్ళి విరాళాలు సేకరించి కాలేజీ యాజమాన్యానికి అప్పగించారు. తనలోని తపనను అక్షరాలతో పొదిగి గృహలక్ష్మి, భారతి వంటి పత్రికలకు వ్యాసాలు వ్రాసింది. స్త్రీ జనోద్ధరణ కోసం 1937లో లిటిల్ లేడీస్ ఆఫ్ బృందావన్ అనే సంస్థ ప్రారంభించారు. భర్త ఉద్యోగరీత్యా ఈమె ఢిల్లీ వెళ్ళారు. ఆకాశవాణిలో ఆమె తొలి తెలుగు ప్రసంగం ఢిల్లీ నుండి ప్రసారమయింది. 1944 సంవత్సరంలో భర్తకు బదిలీ కావడంతో మద్రాసుకు మకాం మార్చారు. భర్త ప్రోత్సాహంతో, ఆమె దుర్గాబాయమ్మను సందర్శించి ఆమెతో పాటుగా సేవ చెయ్యాలనే ఆకాంక్షను వెలి బుచ్చారు. దుర్గాబాయమ్మ దానికంగీకరించి ఆమెకు "ఆంధ్రమహిళ" పత్రిక పూర్తి బాధ్యతను అప్పగించింది. మద్రాసులో ఆమెకు బులుసు సాంబమూర్తి, భోగరాజు పట్టాభి సీతారామయ్య, టంగుటూరి ప్రకాశం పంతులు మొదలైన ప్రముఖుల సాంగత్యంతో ఆమె ఎన్నో విషయాలు తెలుసు కోగలిగారు. దుర్గాబాయమ్మ గారితో కలిసి "కస్తూరిబా నిధి"కి విరాళాలు ఒక సంవత్సరంలో 6 లక్షలు ప్రోగు చేశారు. ఆ రోజుల్లో 6 లక్షలంటే సామాన్యం కాదు. మహాత్మాగాంధీ ఆజ్ఞ ప్రకారం దుర్గాబాయమ్మతో కలసి ఆ నిధితో ఆమె రాష్ట్రమంతా పర్యటించి, "కస్తూరిబా సేవా సంఘాలు" స్థాపించి అనుభ వజ్ఞులైన సేవికలను ఏర్పాటు చేశారు. ఈనాటికీ అవి నిర్వి రామంగా సేవలు చేస్తున్నాయంటే వాటి వెనుక ఆమె కృషి ఎంతో ఉంది. భర్త ఉద్యోగరీత్యా అరకు వెళ్ళి నప్పుడు అక్కడి గిరిజనుల పూరిళ్ళు, ఆహారం, భాష, కట్టుబాట్లు విచిత్రంగా వుండటం ఆమె గమనించారు. అక్కడి అనారోగ్యాలూ, విష జ్వరాలూ, కొండదేవతల కిచ్చే నరబలులు, జంతు బలులూ చూసి చలించి పోయి, మద్రాసులోని స్త్రీ శిశు సంక్షేమ అధికారి పారిజాతం నాయుడికి లేఖ రాశారు. ఆమె సహకారంతో ఒక సంక్షేమ కేంద్రాన్ని స్థాపించి, తమ కాలనీలోని స్త్రీల సహకారంతో పిల్లలకు చదువు, ఆటపాటలు, కుట్లు, పారిశుధ్యం నేర్పుతూ సుగుణమణి ఐదు సంవత్సరాలు వారికి సేవ చేశారు. ఇప్పటికీ అక్కడ ఆ కేంద్రంలో స్త్రీలకు, పిల్లలకు చదువు, వృత్తి విద్యలు, ఆరోగ్య సూత్రాలు నేర్పుతున్నారు. 1944 నుంచీ ఆలిండియా రేడియో లోనూ, టి.వి. వచ్చిన తరువాత అన్ని ఛానల్స్‌లోను ఎన్నో స్త్రీల సమస్యల గురించి తన నిశ్చితాభి ప్రాయాలను వెలిబుచ్చుతూనే ఉండేవారు. శిశువుల నుంచీ వృద్ధుల దాకా స్త్రీలను ఆదు కోవాలనే ఆశయంతో సుందర్ నగర్‌లో వృద్ధాశ్రమం ఏర్పాటు చేశారు. ఆమె దుర్గాబాయమ్మ కోరిక మేరకు 1957 అక్టోబరులో హైదరాబాదు వచ్చి స్థిరనివాసం ఏర్పాటు చేసు కున్నారు. "ఆంధ్ర మహిళాసభ" హైదరాబాద్ శాఖను అప్పటి రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించారు. అప్పుడు విద్యానగర్‌లో ప్రారంభించిన "ఆంధ్ర మహిళాసభ" మెటర్నిటీ హాస్పిటల్, హేండీక్రాఫ్ట్స్ ఇన్‌స్టిట్యూట్, హైస్కూల్, హాస్టల్, అసెంబ్లీహాల్ లతో నిండిపోతే, ఉస్మానియా యూనివర్సిటీలో కూడా స్థలం తీసుకుని ఆర్ట్స్, సైన్స్, లా కాలేజీలు, కంప్యూటర్ కోర్స్, సంగీతం క్లాసులు, లిటరసీ భవన్, గాంధీభవన్, హాస్టల్, వికలాంగుల స్కూలు, ఫిజియోథెరపీ, నర్సింగు హాస్టల్ అలా ఎన్నో ఏర్పాటు చేశారు. 260 మంది పిల్లలు ఎన్నో వృత్తి విద్యలు నేర్చుకుంటున్నారు. "ఆంధ్ర మహిళాసభ" పెట్టిన కొత్తలో దుర్గాబాయమ్మతో కలిసి ఆమె ఇంటింటికీ తిరిగి బేడా, పావలా కూడా విరాళాలుగా సేకరించారు. అలా మొదలైన సేవ మరణించే వరకూ లక్షలలో విరాళాలు సేకరిస్తూ "ఆంధ్ర మహిళాసభ"ను శాఖోప శాఖలుగా విస్తరిస్తూ, కొన్ని శాఖలకు కార్యదర్శిగా, సలహా దారుగా సేవలు చేస్తూ, 6 ఏళ్ళు అధ్యక్షురాలిగా సమర్థ వంతంగా ఆ పదవిని నిర్వహించారు. దుర్గాబాయమ్మ మరణించాక 'ఆంధ్ర మహిళాసభ' పూర్తి బాధ్యతలను చేపట్టారు. ట్రస్ట్ బోర్డ్‌కి మరణించే వరకు తన సహాయ సహకారాలను అందించారు. ఆమె ఆధ్వర్యంలో దుర్గాబాయమ్మ సెంటినరీ సెలబ్రేషన్స్ చాలా ఘనంగా జరిగింది. మద్రాసు, హైదరాబాద్‌ల లోనే కాకుండా, కర్నూలు, సంగా రెడ్డి, మహబూబ్ నగర్, ఇబ్రహీం పట్నం లలో కూడా ఆంధ్ర మహిళాసభ ఎంతో కృషి చేస్తున్నది. ఎడల్ట్ ఎడ్యుకేషన్ రూరల్ ఏరియాలలో లిటరసీ హౌస్ దక్షిణ భారతంలో "ఆంధ్ర మహిళాసభ"లో మాత్రమే వున్నది. వాలంటరీ సెక్టార్‌లో కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ ఇచ్చే మొదటి సంస్థ యిదే. ఇన్ని సంస్థలు దుర్గా బాయమ్మ తదనంతరం కూడా అంత ఘనంగానూ నడుస్తున్నా యంటే, అది ఆమె ఓర్పు, నేర్పు, సహనం, సమయపాలనల వల్లనే. "ఆంధ్ర మహిళ" పత్రిక పూర్తి బాధ్యత సుగుణమణి తీసుకున్నారు. అందులో కనుపర్తి వరలక్ష్మమ్మ, ఆచంట రుక్మిణమ్మ, కాంచనపల్లి కనకాంబ మొదలైన ఆనాటి ప్రముఖ రచయిత్రుల వ్యాసాలను ప్రచురించటమే కాదు, తనూ స్వయంగా వ్రాసి పత్రికను తీర్చిదిద్దారు. ప్రూఫులు దిద్దటం దగ్గరనుంచీ, స్టాంపులు అంటించి నడిచివెళ్ళి పోస్ట్ చెయ్యటం దాకా అన్ని బాధ్యతలూ ఈమే నిర్వర్తించే వారు. అటు 'ఆంధ్ర మహిళాసభ'లో స్త్రీ సంక్షేమంతో పాటుగా, యిటు 'బాలానంద సంఘం'లో శిశుబాలల సంక్షేమానికీ ఆమె అంకితమైనారు. 'బాలానంద సంఘం'లో మొదటి నుంచే ఉపాధ్యక్షురాలిగా ఆమె ఎంతో సేవ చేశారు. రేడియో అన్నయ్య న్యాయపతి రాఘవ రావు, అక్కయ్య న్యాయపతి కామేశ్వరి దంపతులకు ఆమె ఎంతో ఆత్మీయురాలు. న్యాయపతి రాఘవరావు చనిపోయి తరువాత 1984 నుండి ఆమె బాలానంద సంఘం అధ్యక్షురాలిగా పని చేశారు. ఆమె ఆధ్వర్యంలో "ఆంధ్ర బాలానంద సంఘం" 1990 సంవత్సరంలో స్వర్ణోత్సవాలను దిగ్విజయంగా జరుపుకున్నది. ప్రజా జీవితంలో ఎన్నో పదవులు ఆమెను వరించాయి. ఆంధ్ర మహిళా సభ కార్యదర్శి/సలహాదారు/అధ్యక్షురాలుగా, ఆంధ్ర బాలానంద సంఘం ఉపాధ్యక్షురాలు/అధ్యక్షురాలుగా, మద్రాస్ రాష్ట్ర సొసైటీ అడ్వయిజరీ బోర్డు సభ్యురాలుగా, వికలాంగుల సలహాబోర్డు సభ్యురాలుగా, కస్తూర్బా గాంధీ సేవాసంఘం ఉమెన్ కమిటీ కార్యదర్శిగా, శారదా సంఘం ఆంధ్రప్రదేశ్ ఛైర్‌పర్సన్‌గా, ఉమ్మడి ఏపీ కార్మిక సంక్షేమ సలహా కమిటీ సభ్యురాలుగా వివిధ పదవులు చేపట్టి సేవలు అందించారు. 1991లో ఛైల్డ్ వెల్ఫేర్‌కి గాను నేషనల్ అవార్డు అప్పటి ప్రెసిడెంట్ చేతుల మీదుగా, 1991లో శిరోమణి ఇన్‌స్టిట్యూట్, న్యూఢిల్లీ వారి చేత వికాసశ్రీ అవార్డు 1993 లో భరతముని కళా అవార్డు, 1994లో రాజీవ్‌రత్న నేషనల్ అవార్డు, 2000లో మిలీనియమ్ అవార్డు, 200లో రామకృష్ణ మఠ్ ద్వారా లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డు, 2001లో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా హైదరా బాద్ పెరల్ సిటీ జూనియర్ ఛాంబర్ వారిచె హైదరాబాద్ పెరల్ అవార్డు, 2002లో గాంధీగారి మనుమరాలు, తారాగాంధీ చటర్జీ ద్వారా సర్వోదయా సంస్థ అవార్డు, 2005లో రామినేని ఫౌండేషన్ విశేష పురస్కారం, కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తమ సంఘ సేవకురాలు పురస్కారం, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ అవార్డు, ఇందిరా ప్రియదర్శిని ప్రతిభా అవార్డు తదితర పురస్కారాలు, సన్మానాలు పొందారు. ఆమె తన 99వ యేట 2017, జూలై 5వ తేదీ బుధవారం హైదరాబాదులో మరణించారు.

# స్త్రీ చైతన్యం... ఓల్గా రచనల లక్ష్యం

పోపూరి లలిత కుమారి. ఈ పేరు చాలా మంది సాహిత్యా భిమానులకు అపరిచితం. కానీ ఓల్గా అంటే– తెలియని సాహితీ ప్రియులు లేరు. తెలుగునాట ఆమె పరిచయ అవసరం అసలే లేని అభ్యుదయ రచయిత్రి. ఓల్గా అంటే వేయి వోల్టుల ఒక అక్షర ప్రవాహం. ఆమె రచనలు కణకణ మండే నిప్పు కణికలు. ఆమె ప్రసంగాలు భగభగ మండే నినాదాలు. ఓల్గా అసలు సిసలైన స్త్రీ వాది. ఆమెకు స్త్రీవాదమే సందర్భం. స్త్రీవాదమే ఉద్యమం. స్త్రీవాదమే సాహత్యం. స్త్రీవాదమే నేపథ్యం. స్త్రీవాదం సాహిత్యం లోనూ, సమాజంలోనూ బలంగా నాటుకు పోవాలన్నదే ఆమె సంకల్పం. బలమైన ఉద్యమాలను నిర్మించుకుంటూ వెళ్తే తప్ప ఆకాశంలో సగం అవకాశంలో సగం లాంటి పదాలకు న్యాయం చేకూరదని ఆమె నమ్మారు. అందుకు ఆమె సాహిత్యాన్ని ఎంచుకున్నారు. ఆమె పెరిగిన నేపథ్యం, చుట్టూ ఉన్న సాన్ని హిత్యం, చదువుకున్న సాహిత్యం– అన్నీ కలగలిపి అభ్యుదయ భావాలకు ఊపిరి లూదాయి. గోర్కీలాంటి అనువాద పుస్తకాలు. పదో ఏటనే శ్రీశ్రీ మహాప్రస్థానం ఆమెపై ఎంతో ప్రభావం చూపాయి. తర్వాత చలం, కొడవటిగంటి కుటుంబరావు రచనల వల్ల ప్రభావితమై, స్త్రీ చైతన్యము అంశముగా రచనలు చేసి, తనకై ఒక ప్రత్యేక స్థానం సంపాదించారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఓల్గాగా సుపరిచితులైన "పోపూరి లలిత కుమారి"కి ప్రత్యేక స్థానం ఉంది. రాజకీయ, సాహిత్య రంగపు చర్చలో స్త్రీవాద దృక్పథాన్ని ప్రవేశ పెట్టిన తెలుగు రచయిత్రిగా ఆమె గుర్తింపు పొందారు. ప్రగతిశీల రచయిత్రిగా... ఓల్గా కథలు, నవలలు, పద్యాలు స్త్రీ సాహిత్య ములో ఎన్నదగినవి. పత్రికలలో, సాహిత్యములో, అనువాద ములలో మహిళా హక్కులపై విస్తృత చర్చలకు ఆమె తెర లేపారు. స్త్రీవాద ఉద్యమానికి ప్రతీకగా నిలిచిన ఓల్గా, తనను తాను తెలుగులో గురజాడ అప్పారావు వ్రాసిన కన్యాశుల్కంతో ప్రారంభమైన అభ్యుదయ రచనా పరంపరలో భాగంగా కూడా భావించారు. నవంబర్ 27, 1950న గుంటూరు జిల్లా చుండూరు మండలం యడ్లపల్లి గ్రామములో పోపూరి వెంకట సుబ్బారావు, వెంకట సుబ్బమ్మ దంపతులకు ఆమె జన్మించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలో తెలుగు సాహిత్యంలో స్నాతకో త్తర విద్య (ఎం.ఎ) పూర్తి చేసిన తర్వాత తెనాలిలోని వి.ఎస్.ఆర్. కళాశాలలో తెలుగు అధ్యాపకు రాలిగా పనిచేశారు. చలన చిత్ర రంగములో 'ఉషా కిరణ్' సంస్థకు కథా రచయిత్రిగా పనిచేసి మూడు చిత్రాలు నిర్మించి పురస్కారాలు పొందారు. ఆమె రాసిన "స్వేచ్ఛ" నవలను వివిధ భారతీయ భాషల్లోకి అనువదించ డానికి నేషనల్ బుక్ ట్రస్టు స్వీకరించింది. 1986 నుండి 1995 వరకు ఆమె ఉషా కిరణ్ మూవీస్ లో సీనియర్ కార్యవర్గ సభ్యురాలిగా పని చేసారు. 1991 నుండి 1997



వరకు అస్మిత రిసోర్స్ సెంటర్ ఫర్ విమెన్ కు అధ్యక్షురాలిగా పని చేసారు. అమెరికన్ లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ వారు ఓల్గా వ్రాసిన 12 రచనలను, ఆమె కథల ఆంగ్లానువాదములను తమ సంగ్రహములో చేర్చారు. రాజకీయ కథలు –1993, స్వేచ్ఛ – 1994, సహజ – 1995, ప్రయోగం – 1995, మానవి – 1998, కన్నీటి కెరటాల వెన్నెల – 1999, గులాబీలు – 2000, అకాశంలో సగం (ఉత్తమ నవల పురస్కారం), పలికించకు మౌన మృదంగాలు, అలజడి మాజీవితం, జీవితం, కన్నీటి కెరటాల వెన్నెల, అక్షర యుద్ధాలు – 2009, అతడు – ఆమె మనం – 2005, నవలా మాలతీయం – 2006, సరిహద్దులు లేని సంధ్యలు తదితరాలు ఆమె ప్రముఖ రచనలు. "స్వేచ్ఛ" నవలకు 1987 – ఉషోదయ పబ్లికేషన్స్ వారి ఉత్తమ నవల రచయిత అవార్డు, 1990 – ఉదయం మాగజిన్ వారు తోడు' అనే కథకు ఉత్తమ నవల రచయిత అవార్డు, 1998 – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నంది అవార్డు ఉత్తమ కథ రచయిత, 1999 – తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ స్త్రీ రచయిత అవార్డు, 2014 – లోక్ నాయక్ ఫౌండేషన్ సాహితీ పురస్కారానికి ఓల్గా ఎంపిక య్యారు. 2015 – ఆమె వ్రాసిన "విముక్త" కథల సంపుటి ద్వారా ప్రతిష్ఠాత్మకమైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుకు ఎంపికైనారు. ఈ సంకలనాన్ని డాక్టర్ కె.రామ చంద్రమూర్తి, డాక్టర్ ఎ.మంజులత, డాక్టర్ జి.యోహాన్ బాబుల జ్యూరీ బృందం ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. ఈ కథల గురించి ఓల్గా... వర్తమాన సమాజంలో స్త్రీల వేదనలకు ప్రాతినిధ్యం వహించే కథలు కూడా. ఇవాల్టి సమాజంలో అనేక ఆంక్షలకూ అవమానలకూ హింసలకూ గురై వాటినధిగమించి లేస్తున్న స్త్రీలు కొందరైతే, వాటిలోనే కూరుకుపోయి వాటిని దాటలేక, దాటాలని తెలియక, నానా యాతనలు పడుతున్న స్త్రీలెందరో – తమను హింసించే భర్తల నుండి విముక్తం కావాలనే స్పృహ లేకుండా వారిని ద్వేషిస్తునే, అసహ్యించు కుంటునే వారిని గట్టిగా పట్టుకునే స్త్రీలు – ద్వేషంతో తమను తాము హింసించుకోడం అలవాటైన స్త్రీలు – ఆ స్త్రీల కోసం ఈ కథలు అని పేర్కొన్నారు. స్వేచ్ఛ ఎవరో ఇచ్చేది కాదు. ఎవరినుండి సాధించుకునేది కాదు. మన అవసరాలను, మన ఉనికికి అత్యవసర విషయాలను మనం గుర్తించడమే స్వేచ్ఛ. నిజానికి అది సాధించడం చాలా కష్టం" అంటారు స్వేచ్ఛ నవల రాసిన సందర్భంలో. స్త్రీ ఎదుర్కొనే ప్రతి సమస్య గురించీ ఆమె ఒకో కథలో కనిపి స్తుంది. ప్రత్యేకత దాని ప్రయోజ కత్వం. తాను సాహిత్యానికి ఓ ప్రయాజనం ఉండాలన్న ఆశయం తోనే రచనలు మొదలు పెట్టానని చెబుతారు ఓల్గా. ప్రతి కథలోనూ తన లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నం చేస్తుంటారు. అందుకనే ఆమె కథలో ఓ సూటిదనం కనిపిస్తుంది. అందులో ఒకోసారి సుదీర్ఘమైన చర్చలూ వినిపిస్తాయి. చివరికి ఓ పరిష్కారమూ ఉంటుంది. ఇలా స్త్రీ విముక్తి కోసం ఆమెకు ఉన్న మొక్క వోని ధృఢ సంకల్పం ఆమె ప్రతి కథలోనూ కనిపిస్తుంది.

# నిబద్ధత గల నేత వీపీ సింగ్

భారత దేశ రాజకీయాలలో తనదంటూ ప్రత్యేక ముద్ర వేసిన నేత విశ్వనాథ్ ప్రతాప్ సింగ్. పధాన మంత్రి కావడానికి ముందు అవినీతిపై పోరాడటానికి అధికారాన్ని త్యాగం చేసిన ఆదర్శ నేత ఆయన. వీపీ సింగ్ అవినీతిని జాతీయ సమస్యగా మార్చాడు. వివాదాస్పదమైన బోఫోర్స్ తుపాకీ ఒప్పందంపై రాజీవ్ గాంధీ ప్రభు త్వాన్ని ఇరకాటంలో పెట్టాడు. అవినీతికి వ్యతిరేకంగా తన పోరాటాన్ని వీధుల్లోకి తీసుకెళ్లడానికి కేబినెట్ నుండి రాజీనామా చేశాడు. హెచ్‌డిడబ్ల్యూ జలాంతర్గామి ఒప్పందానికి సంబంధించిన విచారణపై అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీతో విభేదాల కారణంగా తాను రాజీనామా చేశానని 2005 లో శేఖర్ గుప్తాకు ఇచ్చిన ఇంట ర్వ్యూలో చెప్పాడు. రక్షణ ఒప్పం దాలలో అవినీతి 1989 లోక్‌సభ ఎన్నికలలో కేంద్ర సమస్యగా మారింది. అంతేగాక 1990 ఆగస్టులో, విపి సింగ్ పార్ల మెంటులో చాలా కాలంగా మరచిపోయిన మండల్ కమిషన్ నివేదిక సిఫారసులను ప్రవేశపెట్టి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఓబిసి సమాజ రిజర్వేషన్లకు మార్గం సుగమం చేసిన ప్రధానిగా చరిత్రలో మిగిలి పోయాడు. వీపీ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన జీవితంలో కొన్ని ముఖ్యాంశాలను గుర్తు చేసుకునే చిరు ప్రయత్నం. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ (జూన్ 25, 1931 – నవంబరు 27, 2008) భారతదేశ ఏడవ ప్రధాన మంత్రిగా 1989 నుండి 1990 వరకు పనిచేసాడు. ఆ సమయంలోనే మండల్ కమిషన్ నివేదిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలలో వెనుకబడిన కులాలకు 27% రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించాడు. వీపీ సింగ్ 1931 జూన్ 25 న మండా ఎస్టేట్ ను పరిపాలించిన రాజపుత్ర జమీందారీ కుటుంబంలో జన్మించాడు. అయన డెహ్రాడూన్ లోని కలనల్ బ్రౌన్ కేంబ్రిడ్జ్ స్కూలులోబీ అలహాబాద్, పూణె విశ్వవిద్యాలయాలలో చదివాడు. రాజస్థాన్ లోని డియోగర్ – మడారియా రాజు కుమార్తె అయిన సితా కుమారిని 1955 జూన్ 25 న వివాహం చేసుకున్నాడు. ఇది పెద్దలు కుదిర్చిన పెళ్ళి. ఈ వివాహం జరిగినపుడు ఆయనకు 24 సంవత్సరాలు, ఆమెకు 18 సంవత్సరాలు. 1969లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున సభ్యుడయ్యాడు. 1971 లో లోక్‌సభకు ఎన్నిక య్యాడు. 1974లో ప్రధానమంత్రి ఇందిరా గాంధీ మంత్రి వర్గంలో వాణిజ్య శాఖ ఉపమంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు. 1976 నుండి 1977 వరకు వాణిజ్య శాఖా మంత్రిగా తన సేవలనందించాడు. 1980లో జనతా పార్టీ తరువాత ఇందిరా గాంధీ మరల ఎన్నుకో బడినప్పుడు, ఇందిర ఆయన్ని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని చేసింది. అలా 1980%–%82 వరకు పని చేశాడు. 1983లో తిరిగి వాణిజ్య మంత్రి పదవిని పొందాడు. 1984 సార్వత్రిక ఎన్నికల తరువాత భారతదేశ 10వ కేబినెట్ లో ఆర్థిక మంత్రిగా రాజీవ్ గాంధీచే నియ మితుడయ్యాడు. బహుశా గతంలో కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక సహాయాన్ని అందించిన పారిశ్రామిక వేత్తలపై ఆదాయపు పన్ను శాఖ దాడులు జరుపుతున్నందున ఆ పదవి నుండి




తొలగించ బడ్డాడు. ఆర్థిక మంత్రిత్వ శాఖనుండి ప్రక్కకు తప్పించినప్పటికీ, సింగ్ కు దేశ ప్రజలలో ఉన్న జనాదరణ కారణంగా 1987 జనవరిలో రక్షణ మంత్రి బాధ్యతలను అప్పగించారు. నాలుగు వందల 155ఎంఎం శతఘ్నులను స్వీడిష్ కంపెనీ ఏబీ బోఫోర్స్ కంపెనీ నుంచి 1437 కోట్ల రూపాయల ఖర్చుతో కొనడానికి ఒప్పందం కుదిరిన విషయంలో, భారతదేశం, స్వీడన్ ప్రభుత్వాల్లోని పెద్దల మధ్య జరిగిన అవకతవ కలపై దృష్టి సారించాడు. ఈ అంశం రాజీవ్ గాంధీ ప్రభుత్వాన్ని కుది పేసింది. దానిపై దర్యాప్తు చేయించ డానికి ముందే ఆయనను క్యాబినెట్ నుండి తొలగించారు. ఫలితంగా సింగ్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి, లోక్‌సభ సభ్య త్వానికి రాజీనామా చేసాడు. 1989 ఎన్నికలలో రాజీవ్ గాంధీని పదవినుంచి తొలగించటానికి, ఆయనకు వ్యతిరేకంగా వామ పక్షాలు, భారతీయ జనతా పార్టీతో కలసి ఒక కూటమి ఏర్పాటు చేయడానికి సింగ్ బాధ్యత వహించాడు. 1989లో ఆయన పాత్ర భారత రాజకీయాల దిశను మార్చింది. కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి వచ్చిన తరువాత సింగ్... అరుణ్ నెహ్రూ, అరిఫ్ మొహమ్మద్ ఖాన్ లతో కలసి జనమోర్చా పేరుతో ప్రతిపక్ష పార్టీని ప్రారంభించాడు. అలహాబాద్ లోక్‌సభకు జరిగిన ఉపఎన్నికలలో సునీల్ శాస్త్రిని ఓడించి తిరిగి ఎన్నికయ్యాడు. 1988 అక్టోబరు 11 న జనతాపార్టీ సంకీర్ణం నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ జన్మదినం సందర్భంగా రాజీవ్ గాంధీని వ్యతిరేకించే పార్టీలైన జనమోర్చా, జనతాపార్టీ, లోక్‌దళ్, కాంగ్రెస్ (ఎస్) పార్టీలను కలిపి జనతాదళ్ పార్టీని స్థాపిం చాడు. జనతాదళ్ పార్టీకి అధ్యక్షు డైనాడు. ద్రవిడ మున్నేట్ర ఖగజం, తెలుగుదేశం పార్టీ, అసోం గణ పరిషత్ వంటి ప్రాంతీయ పార్టీలతో కలసి జనతాదళ్ పార్టీ నేషనల్ ఫ్రంట్ పేరుతో సంకీర్ణ దళం ఏర్పడినది. దీనికి వి.పి.సింగ్ కన్వీనరుగా, ఎన్.టి.రామారావు అధ్యక్షునిగా, పర్వతనేని ఉపేంద్ర జనరల్ సెక్రటరీగా నియమి తులయ్యారు. 1989 సార్వత్రిక ఎన్నికలలో నేషనల్ ఫ్రంటు, కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలైన భారతీయ జనతా పార్టీ, వామపక్ష పార్టీల (రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీలను)తో కలసి సీట్ల సర్దుబాటు చేసుకొని పోటీ చేసింది. అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీల నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ, కమ్యూ నిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్టు), కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా వంటి వామపక్షాలు ప్రభుత్వం బయటి నుండి మద్దతు ఇవ్వడంతో ప్రభుత్వం ఏర్పడింది. పార్లెమెంటు సెంట్రల్ హాల్ లో 1989 డిసెంబరు 1 జరిగిన సమావేశం ద్వారా వి.పి.సింగ్ ప్రధాన మంత్రిగా ఎన్నుకోబడి, 1989 డిసెంబరు 2 న భారత దేశ 7వ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి, 1990 నవంబరు 10 వరకు ఒక సంవత్సరం లోపే ప్రధాన మంత్రిగా పనిచేసాడు. మార్చి 1990 లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో సింగ్ సంకీర్ణ పభుత్వం పార్లమెంటు లోని రెండు సభలలో నియంత్రణ సాధించింది. ఈ కాలంలో జనతాదళ్ పార్టీ ఐదు రాష్ట్రాలలో అధికారం చేజిక్కించు కుంది. హర్యానా రాష్ట్రంలోని ఓం ప్రకాష్ చౌతాలా ప్రభుత్వం, గుజ రాత్ లోని చిమన్ భాయ్ పటేల్ ప్రభుత్వం, ఒడిశాలోని బిజూ పట్నాయక్ ప్రభుత్వం, బీహార్ లోని లాలూ ప్రసాద్ యాదవ్ ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్ లోని ములాయం సింగ్ యదవ్ ప్రభుత్వాలను జనతాదళ్ పార్టీ ఏర్పరచింది. నేషనల్ ఫ్రంటు లోని మిత్రపక్షాలైన ఎన్.టి రామరావు, ప్రఫుల్ల కుమార్ మహంతా కూడా ప్రభుత్వాలను ఏర్పరచారు. జనతాదళ్ కేరళ రాష్ట్రంలోని ఇ.కె.నాయనార్ తో, రాజస్థాన్ లో భైరాన్ సింగ్ షెకావత్ తో కూడా అధికారాన్ని పంచుకుంది. మండల్ కమిషన్ నివేదిక మండల్ కమిషన్ భారత దేశంలోని సామాజిక, విద్యాపరంగా వెనుక బడిన తరగతుల పరిస్థితులని అధ్యయనం చేసే కమీషన్. దీనిని 1979 జనవరి 1 న అప్పటి జనతా పార్టీ కి చెందిన భారత ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయ్ చే ప్రారంభించ బడినది. ఆ కాలంలో ఏర్పాటు చేసిన కమిషన్ ఛైర్మన్ గా బి.పి.మండల్ వ్యవహరించాడు. అయన రూపొందించిన మండల్ కమిషన్ నివేదిక భారత దేశంలో వెనుక బడిన తరగతులు, యితర వెనుక బడిన తరగతులుగా సూచించ బడిన కులాలకు సామాన్య జన స్రవంతిలో అను సంధానం చేసే మార్గాలను అధ్యయనం చేసి క్రమ బద్ధము, న్యాయ బద్ధమూ అయిన విధాన నిర్మాణాన్ని ప్రభుత్వానికి సమర్పిం చింది. కానీ ఆ సమయానికి మురార్జీ దేశాయి ప్రధాని పదవి నుండి వైదొలగ వలసి వచ్చింది. తరువాత కాంగ్రెస్ పాలనలో సుమారు 10 సంవత్సరాలు మండల్ కమిషన్ నివేదిక బుట్ట దాఖలు అయిపోయింది. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం పతనమై వి.పి. సింగ్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మండల్ కమీషన్ నివేదికకు తన ప్రభుత్వ ఆమోద ముద్ర వేసాడు. ఓబిసి రిజర్వేషన్లను (క్రిమీలేయర్ కంటే దిగువన) 2008 లో సుప్రీం కోర్టు సమర్థించింది. ఆయన పాలనా సమయంలో శ్రీలంక లోని తమిళ వేర్పాటు వాద ఉద్యమాన్ని ఎదుర్కోవడానికి అంతకు పూర్వం రాజీవ్ గాంధీ భారత సైన్యాన్ని పంపించి చేపట్టిన, విఫలమైన ఆపరేషన్‌కు ముగింపు పలకాలని నిర్ణయించాడు. భారత సరిహద్దులో యుద్ధాన్ని ప్రారంభించేందుకు బెనజీర్ భుట్టో నేతృత్వంలోని పాకిస్తాన్ చేసిన ప్రయత్నాలను ఆయన అడ్డుకున్నాడు.

# శనగలు, బెల్లం కలిపి తింటున్నారా..!



మన శరీరం బలంగా ఉండాలంటే ప్రొటీన్లు, కాల్షియం, ఐరన్, మినరల్స్ ఉన్న ఆహారం తినడం చాలా ముఖ్యం. బెల్లం, శెనగలు రెండింటితో ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. శనగల్లో ప్రొటీన్, కాల్షియం, మెగ్నీషియం, వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. బెల్లంలో ఐరన్, మెగ్నీషియం లభిస్తాయి. అయితే ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే ఎన్నో వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. జీవక్రియను పెరుగుతుంది: ప్రతిరోజూ ఉదయం శనగలు, బెల్లం కలిపి తింటే కండరాలు దృఢంగా మారుతాయి. వ్యాయాయం చేసే వారు, జిమ్ కు వెళ్లేవారు వీటిని తప్పనిసరిగా తీసుకోవాలి. ఎందుకంటే బెల్లంలో పొటాషియం పుష్కలంగా ఉండడం వల్ల జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. బరువు తగ్గుతారు: ప్రస్తుతం చాలా మంది ఎదుర్కొంటున్న సమస్యలు అధికబరువు , ఊబకాయం. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నవారికి శనగలు, బెల్లం దివ్యౌషధం లాంటివి. వీటిని రోజువారీ ఆహారంలో తీసుకుంటే బరువు తగ్గుతారు. ప్రతిరోజూ 100గ్రాముల శనగలను ఆహారంలో తీసుకుంటే శరీరానికి 19 గ్రాముల ప్రొటీన్ అందుతుంది. ఎసిడిటిని దూరం చేస్తుంది: ప్రస్తుత కాలంలో చాలామంది ఎసిడిటి సమస్యతో భాదపడుతున్నారు. ఎసిడిటి సమస్యను తగ్గించాలంటే బెల్లం, శనగలు ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇవి మీ జీర్ణశక్తిని బలంగా ఉంచుతాయి. శనగల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఈ సూపర్ ఫుడ్ డైజెస్టివ్ ఎంజైమ్?లను యాక్టివేట్ చేస్తాయి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది: వీటిని డైట్ లో చేర్చుకుంటే జ్ఞాపకశక్తికి పెరుగుతుంది. ఇది శరీరంలో సెరోటోనిన్ అనే హార్మోన్ ను మెరుగుపరుస్తుంది. దీంతో మీ మెదడు పనితీరు బాగా పెరుగుతుంది. అంతేకాదు ఒత్తిడి కూడా తగ్గుతుంది. దృఢమైన దంతాల కోసం: శనగలు , బెల్లం కలిపి తింటే ఎముకలు, దంతాలు బలంగా ఉంటాయి. వీటిలో ఉండే భాస్వరం దంతాలను బలపరుస్తుంది. 10 గ్రాముల బెల్లం 4 మిల్లీగ్రాముల భాస్వరం, 100గ్రాములకు 168 మిల్లీగ్రాముల లభిస్తుంది. గుండె జబ్బులను నయం చేస్తాయి: గుండె సంబంధిత సమస్యలను నయం చేయడంలో శనగలు, బెల్లం ఎంతగానో సహాయపడతాయి. అధిక రక్తపోటును నియంత్రించడంలో ఉపయోగపడతాయి. శనగల్లో కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. కాబట్టి వీటిని ప్రతిరోజూ ఆహారంలో చేర్చుకోవడం మంచిది. రక్తహీనత దూరమవుతుంది: రక్తం రక్తహీనత సమస్యతో బాధపడుతుంటే శెనగలు, బెల్లం కలిపి తినవచ్చు. ఈ రెండూ ఐరన్ పుష్కలంగా ఉన్న కారణంగా రక్తంలో ఆక్సిజన్, ఎర్ర రక్త కణాలను పెంచి శరీరంలో రక్తహీనతను దూరం చేస్తుంది.

# యూరిక్ యాసిడ్ తగ్గించేందుకు ఈ చిట్కా పాటిస్తే చాలు



పెరిగిన యూరిక్ యాసిడ్ సమస్య ఇప్పుడు సర్వసాధారణంగా మారింది. చాలా మంది అధిక యూరిక్ యాసిడ్ వల్ల ఇబ్బంది పడుతున్నారు. యూరిక్ యాసిడ్ అనేది మన శరీరంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థ పదార్థం. ఇది అధికంగా ఉత్పత్తి అయితే శరీర కీళ్లలో పేరుకుపోయి చిన్న స్ఫటికాలను ఏర్పరుస్తుంది. ఇది గౌట్ అనే ఆర్థరైటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. పెరిగిన యూరిక్ యాసిడ్ పాదాలు, మోకాలు, చేతుల కీళ్లలో వాపు, నొప్పి, మంటను కలిగిస్తుంది. సైన్స్ డైరెక్ట్‌లో పబ్లిష్ అయిన అధ్యయనం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సుమారు 60 మిలియన్ల మందికి అధిక యూరిక్ యాసిడ్, గౌట్‌తో బాధపడుతున్నారు. అధిక యూరిక్ యాసిడ్ సకాలంలో నియంత్రించకపోతే మూత్రపిండాలు, కీళ్లపై తీవ్రంగా ప్రభావం చూపుతుంది. ఇక, యూరిక్ యాసిడ్‌ను తగ్గించుకోవడానికి చాలా మంది మందులు వాడతారు. అయినా సరైన ఫలితం ఉండదు. ఇలాంటి వారి కోసం ప్రముఖ ఆయుర్వేద అండ్ యునాని వైద్యుడు డాక్టర్ సలీం జైదీ ఓ చిట్కా చెప్పారు. యూరిక్ యాసిడ్ అనేది సహజ వ్యర్థ ఉత్పత్తి. ఇది రెట్ మీట్, షుగరీ ఫుడ్స్, సీ ఫుడ్ అధికంగా తీసుకోవడంతో పెరుగుతుంది. ఈ ఆహారాల్లో అధిక ప్యూరిన్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతాయి. సాధారణంగా.. మన మూత్రపిండాలు ఈ ప్యూరిన్‌లను ఫిల్టర్ చేసి శరీరం నుంచి మూత్రం ద్వారా విసర్జిస్తాయి. అయితే, మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోయినప్పుడు, ఈ యూరిక్ ఆమ్లం కీళ్లలో పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. గౌట్ ప్రమాదాన్ని పెంచుతుంది. యూరిక్ యాసిడ్ పెరిగితే కీళ్ల నొప్పులు తట్టుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. ఆయుర్వేద అండ్ యునాని వైద్యంలో నిపుణుడు అయిన డాక్టర్ సలీం జైదీ యూరిక్ యాసిడ్‌ను నియంత్రించాలనుకుంటే, దానిని సహజంగానే చేయాలని సూచిస్తున్నారు. వంటగది సుగంధ ద్రవ్యాలు యూరిక్ యాసిడ్ స్థాయిల్ని నియంత్రించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటాయి. పసుపు, ధనియాలు, జీలకర్ర, మెంతులు, నల్ల మిరియాలతో తయారు చేసిన నీటిని ప్రతిరోజూ తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయిల్ని నియంత్రించుకోవచ్చు. ఆ డ్రింక్ ఎలా తయారు చేయాలో ఇప్పుడు చుద్దాం.

కావాల్సిన పదార్థాలు: అర టీస్పూన్ పసుపు/ఒక టీస్పూన్ ధనియాలు/అర టీస్పూన్ జీలకర్ర/ఒక టీస్పూన్ నల్ల మిరియాలు/రాత్రిపూట నానబెట్టిన అర టీస్పూన్ మెంతులు/ రెండు కప్పుల నీరు/ తయారీ విధానం: ఇందుకోసం ముందుగా ఒక పాన్‌లో రెండు కప్పుల నీరు పోసి.. అర టీస్పూన్ పసుపు, ఒక టీస్పూన్ ధనియాలు, అర టీస్పూన్ జీలకర్ర, ఒక టీస్పూన్ మిరియాలు, రాత్రంతా నానబెట్టిన మెంతుల్ని వేయండి. ఆ తర్వాత నీటిని వేడి చేయండి. ఈ నీటిని మీడియం వేడి మీద 10 నిమిషాలు మరిగించాలి. 10 నిమిషాలు మరిగించిన తర్వాత, స్టౌ ఆఫ్ చేయండి. ఆ తర్వాత నీటి మిశ్రమాన్ని ఫిల్టర్ చేసకోండి. మీరు కావాలనుకుంటే రుచిని పెంచడానికి తేనె, నిమ్మరసం యాడ్ చేసుకోవచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో ఈ డ్రింక్ తాగడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. ఈ డ్రింక్‌ను 4-6 వారాల పాటు తాగితే మంచి ఫలితాలుంటాయని డాక్టర్ అంటున్నారు.

# ఈ ఫుడ్స్ తింటే నేచురల్‌గానే రక్తం పెరుగుతుంది





ఐరన్ లోపం అనేది ఎర్ర రక్తకణాలను ఎఫెక్ట్ చేసే కామన్ ప్రాబ్లమ్. ఈ సమస్య ఉంటే కొన్ని లక్షణాలు ఉంటాయి. ఊరికే అలసిపోవడం, శ్వాస ఆడకపోవడం, గుండెకొట్టుకోవడం స్పీడ్‌గా ఉండడం వంటివి ఉంటాయి. సమస్యని తగ్గించుకునేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణంగా మెడిసిన్‌తో ఏ ప్రాబ్లమ్‌ని అయినా తగ్గించుకోవచ్చు. కానీ, నేచురల్‌గానే సమస్యని దూరం చేసుకోవాలంటే కొన్ని ఫుడ్స్ హెల్ప్ చేస్తాయి. అలాంటి ఫుడ్స్ గురించి వివరంగా చెబుతున్నారు డాక్టర్ గౌతమ్. వీటిని డెయిలీ మీ డైట్‌లో యాడ్ చేస్తే మందులతో పనిలేదు, యూరిక్ యాసిడ్ తగ్గేందుకు డాక్టర్ చెప్పిన ఓ సింపుల్ చిట్కా, రోజూ పాటిస్తే అంతా క్లియర్ పెరిగిన చలికి రాత్రి సమయంలో మాటి మాటికీ యూరిన్‌కి వెళ్లాల్సి వస్తోందా, డాక్టర్ చెప్పిన చిట్కాలతో మీ నిద్ర పాడవ్వదు. మునగాకుల్లో కూడా పుష్కలంగా ఐరన్ ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల బాడీలో ఆటోమేటిగ్గా ఐరన్ పెరుగుతుంది. మునగలో ఐరన్, విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీంతో మన బాడీకి ఐరన్ చక్కగా అందుతుంది. కాబట్టి, పుష్కలంగా మునగాకుని పొడిలా వంటల్లో యాడ్ చేసుకుని తినండి. ఎండుద్రాక్షలో కూడా ఐరన్, ఫోలేట్, కాపర్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవి నేచురల్‌గానే రక్తాన్ని పెంచుతాయి. నల్ల ఎండుద్రాక్షలో ఐరన్, విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఐరన్ అబ్జార్బ్ పెరుగుతుంది. వీటిని రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే అందులో కొద్దిగా నిమ్మరసం కలిపి తీసుకుంటే చాలా వరకూ ఐరన్ డెఫీషియెన్సీ వచ్చింది. ఖర్జూరంలో ఐరన్, ఫొలేట్, బి6లు ఉంటాయి. వీటిని మనం తీసుకోవడం వల్ల ఐరన్ లోపం తగ్గుతుంది. ఖర్జూరంలో విటమిన్ సితో పాటు, విటమిన్స్ ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ లెవల్స్ పెరుగుతాయి. రోజుకి కనీసం 3 నుంచి 5 తీసుకోవడం మంచిది. నువ్వుల్లో కూడా ఎక్కువగా ఐరన్, కాపర్, ఫోలేట్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా రక్తం తయారీకి చాలా అవసరం. నువ్వుల్లో ఐరన్, ఇతర పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల నువ్వుల్లో 14.6 మిల్లీ గ్రాముల ఐరన్‌తో పాటు కాపర్, జింక్, విటమిన్ బి6లు ఉంటాయి. ఇవన్నీ కూడా ఐరన్ పెరగడానికి హెల్ప్ చేస్తాయి. వీటితో పాటు గుమ్మడిగింజల్లో ఐరన్ ఉంటుంది. దీంతో పాటు జింక్ ఉంటుంది. గుమ్మడి గింజల్ని తీసుకోవడం వల్ల ఐరన్ లోపం సమస్య తగ్గుతుంది. దీంతో పాటు విటమిన్ సి, మినరల్స్ కూడా ఉంటాయి. ఎక్కువగా ఐరన్ ఉండే ధాన్యం రాగులు. గోధుమల కన్నా 4 రెట్లు ఎక్కువగా ఉంటుంది. రాగులు తీసుకుంటే ఐరన్ డెఫిషియెన్సీ ఉన్నవారు తీసుకుంటే హిమోగ్లోబిన్ లెవల్స్ పెరుగుతాయి. వీటిని కూడా విటమిన్ సితో పాటు తీసుకుంటే చక్కగా ఐరన్ అందుతుంది. రాజ్మాలో కూడా ఐరన్ కూడా ఉంటుంది. రాజ్మాని విటమిన్ సితో కలిపి తీసుకోవడం వల్ల మనకి మన బాడీలో ఐరన్ లెవల్స్ పెరగడానికి హెల్ప్ అవుతుంది.

## శీతాకాలంలో సర్వరోగ నివారిణి.. మహిళలకు ఒక వరమే..



అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి.. ఇది అనేక వ్యాధులతో పోరాడడంలో ప్రభావవంతమైన ఔషధ మూలిక.. అల్లం వికారం, బరువు తగ్గడం, ఋతు నొప్పి, అనేక ఇతర ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. శీతాకాలం ప్రారంభమైన నాటి నుంచి దగ్గు, జలుబు, గొంతు నొప్పి సర్వసాధారణం అవుతాయి. ఈ సమస్యలకు మందుల ద్వారా మాత్రమే పరిష్కారాలు వెతకాల్సిన అవసరం లేదు. భారతీయ వంటగదిలో తక్షణ ఉపశమనం కలిగించే అనేక మూలికలు ఉన్నాయి. అలాంటి అద్భుతమైన ఒక మూలిక అల్లం.. మసాలా దినుసైన అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి.. వాస్తవానికి శీతాకాలంలో అల్లం ప్రాముఖ్యత పెరుగుతుంది. భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ.. అల్లం ఔషధ లక్షణాలను హైలైట్ చేస్తూ.. ఇది అనేక వ్యాధులతో పోరాడడంలో ప్రభావవంతమైన ఔషధ మూలిక అని పేర్కొంది. ఇది వికారం, బరువు తగ్గడం, ఋతుక్రమ నొప్పి.. అనేక ఇతర ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది. ఇంకా, ఇది శరీరం రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.. వైరస్లు - బ్యాక్టీరియాకు తక్కువ అవకాశం కలిగిస్తుందని వివరించింది. అల్లంలో జింజెరాల్ అనే ప్రత్యేక సమ్మేళనం ఉంటుంది. ఇది మంటను తగ్గిస్తుంది.. గొంతు నొప్పిని తగ్గిస్తుంది. చిన్న అల్లం ముక్కను నమలడం లేదా అల్లం టీ తాగడం వల్ల జలుబు లేదా దగ్గు నుండి నిమిషాల్లో ఉపశమనం లభిస్తుంది. ఇది శ్లేష్మం పలుచబడటానికి, బయటకు పంపడానికి కూడా సహాయపడుతుంది. ఆయుర్వేద నిపుణులు.. శీతాకాలంలో టీలో అల్లం జోడించడంతోపాటు.. దగ్గు, వికారం నుండి ఉపశమనం పొందడానికి చిన్న ముక్కను నమలి తినవచ్చని సిఫార్సు చేస్తున్నారు. ఇది వ్యాధులను దూరంగా ఉంచే అద్భుతమైన మసాలా దినుసని.. ఔషధ మూలిక అని పేర్కొంటున్నారు.

# ఇష్టమని వీటిని తెగ తినేస్తున్నారా?



బంగాళాదుంపను కూరగాయలలో రారాజు అని పిలుస్తారు. బంగాళాదుంప ఏడాది పొడవునా లభిస్తుంది. బంగాళాదుంపల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. రుచికి కూడా భలేగా ఉంటాయి. అందుకే వీటితో చేసిన వంటకాలు చాలా మందికి ఎంతో ఇష్టం. బంగాళాదుంపను కూరగాయలలో రారాజు అని పిలుస్తారు. బంగాళాదుంప ఏడాది పొడవునా లభిస్తుంది. బంగాళాదుంపల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. రుచికి కూడా భలేగా ఉంటాయి. అందుకే వీటితో చేసిన వంటకాలు చాలా మందికి ఎంతో ఇష్టం. అయితే వీటిని మితంగానే తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొటాషియం, విటమిన్ సి, శక్తినిచ్చే కార్బోహైడ్రేట్లు వంటి పోషకాలతో సమృద్ధిగా ఉండే బంగాళాదుంపలు ఎంత తినాలనే దానిపై తరచుగా ప్రశ్నలు తలెత్తుతుంటాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బంగాళాదుంపలు పూర్తిగా హానికరం కానప్పటికీ వాటి అధిక వినియోగం పలు ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. రోజుకు 150-200 గ్రాముల ఉడికించిన బంగాళాదుంపలు తీసుకోవడం సురక్షితం. బంగాళాదుంపలను ఎక్కువగా తినడం వల్ల గ్యాస్, ఉబ్బరం, బరువు పెరగడం, రక్తంలో చక్కెరలో హెచ్చుతగ్గులు వంటి సమస్యలు వస్తాయి. బంగాళాదుంపలను మితంగా తినడం వల్ల శరీరానికి తగినంత విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ లభిస్తాయి. బంగాళాదుంపలు రక్తపోటును నియంత్రించడంలో, జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో కూడా సహాయపడతాయి. అయితే, నూనెతో కూడిన బంగాళాదుంప ఉత్పత్తులకు దూరంగా ఉండటం మంచిది. చిప్స్, ఫ్రెంచ్ ఫ్రైస్‌లో పెద్ద మొత్తంలో ట్రాన్స్ ఫ్యాట్స్ , అక్రిలామైడ్ ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ప్రమాదకరం. అందుకే వేయించిన బంగాళా దుంప చిప్స్ తినకూడదు. రాత్రిపూట జీర్ణక్రియ మందగిస్తుంది. బంగాళాదుంపలలోని స్టార్చ్ కొవ్వుగా మారే అవకాశాలు పెరుగుతాయి. కాబట్టి రాత్రి భోజనంలో బంగాళాదుంపలను పూర్తిగా నివారించడం మంచిది. బంగాళాదుంపలను అధికంగా తీసుకోవడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ప్రమాదం పెరుగుతుంది. ఇది కాలక్రమేణా మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. అంతేకాకుండా ఇది ఉబ్బరం, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను కూడా కలిగిస్తుంది. కాబట్టి బంగాళాదుంపలను ఎల్లప్పుడూ మితంగా మాత్రమే తీసుకోవాలి.




## రేణు దేశాయ్ కొత్త సినిమా.. డైరెక్టర్ ఎవరంటే?

టాలీవుడ్ నటి రేణు దేశాయ్.. రవితేజ మూవీ టైగర్ నాగేశ్వరరావుతో రీ ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మరే సినిమాను ఇప్పటి వరకు ప్రకటించలేదు. ఇటీవల కొద్దికాలంగా ఆధ్యాత్మిక యాత్రలు చేస్తూ ఫోటోలను అభిమానులతో పంచుకుంటూ టచ్‌లో ఉంటోంది. అయితే తాజాగా మరో మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది రేణు దేశాయ్. పదహారు రోజుల పండుగ పేరుతో వస్తోన్న టాలీవుడ్ మూవీలో నటించనున్నట్లు సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఫన్ బిగిన్స్ అంటూ అనసూయతో ఉన్న ఫోటోను ఇన్‌స్టాలో పంచుకుంది . ఈ మూవీతో నంది అవార్డ్ విన్నర్ సాయి కృష్ణ దమ్మాలపాటి హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. 2008లో నితిన్ హీరోగా వచ్చిన ద్రోణ సినిమాలో నటనకు గానూ సాయికృష్ణ ఉత్తమ బాలనటుడిగా నంది అవార్డ్ అందుకున్నారు. ప్రముఖ సినీ నిర్మాత డీఎ?స్ రావు తనయుడిగా సినిమాల్లో అడుగుపెడుతున్నారు. ఈ మూవీలో గోపికా ఉద్యన్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమాకు సాయి కిరణ్ అడవి దర్శకత్వం వహిస్తున్నారు. డైరెక్టర్ గతంలో కేరింత, ఆపరేషన్ గోల్డ్ ఫిష్ లాంటి చిత్రాలను తెరకెక్కించాడు. సురేశ్ కుమార్ దేవత, హరిత దుద్దుకూరు, ప్రతిభ అడివి నిర్మిస్తున్నారు. అనూప్ రూబెన్స్ ఈ చిత్రానికి సంగీతమందించ నున్నారు. ఇందులో కృష్ణుడు, వెన్నెల కిషోర్, విష్ణు, అనసూయ భరద్వాజ్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

## పిశాచి 2లో న్యూడిటీ లేదు.. కానీ చాలా ఎరోటిక్ సీన్లుంటాయి ఆండ్రియా

కోలీవుడ్ డైరెక్టర్ మిస్కిన్ తెరకెక్కించిన హార్రర్ మూవీ పిశాచి బాక్సాఫీస్ వద్ద హిట్‌గా నిలిచింది. ఆ తర్వాత పలు భాషల్లో కూడా రీమేక్ అయింది. ప్రస్తుతం మిస్కిన్ ఈ బ్లాక్‌బస్టర్ సీక్వెల్‌పై పనిచేస్తున్నాడు. ఈ చిత్రంలో తమిళ నటి, గాయని ఆండ్రియా జెర్మియా లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ సీక్వెల్ పలు ఆర్థికపరమైన చిక్కులతో ఆలస్యమవుతూ వస్తోంది. ఇదిలా ఉంటే పిశాచి 2లో న్యూడ్ కంటెంట్ ఉండబోతుందని నెట్టింట పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇదే విషయంపై క్లారిటీ ఇచ్చింది ఆండ్రియా. స్క్రిప్ట్ దశలో న్యూడిటి ఉండేది.. కానీ షూటింగ్ వరకు వచ్చే సరికి మిస్కిన్ సార్ ఆ పోర్షన్లను తీసేశారు. దానికి గల కారణమేంటనేది మాత్రం తనకు తెలియదని ఆండ్రియా చెప్పింది. పిశాచి 2లో న్యూడిటీ లేదు.. కానీ చాలా ఎరోటిక్ సీన్లుంటాయి. మిస్కిన్ సార్ ఈ సినిమాను మనుగడ (అస్తిత్వం)కోసం చేయడం లేదు. గతంలో ఆయన చాలా మంది పెద్ద హీరోలతో పనిచేశారు. అలాంటి డైరెక్టర్ ఓ పాత్ర కోసం నన్నేదైనా చేయాలని అడిగితే.. నేను ఆయన విజన్ నమ్మాలి. ఆయన ఉద్దేశం వేరే ఉంది. కొంతమంది నా స్కర్ట్‌ను కూడా కిందకి లాగమని అడిగారని చెప్పుకొచ్చింది. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ హార్రర్ చిత్రంలో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కామియో రోల్‌లో నటిస్తుండగా.. పూర్ణ, సంతోష్ ప్రతాప్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. రాక్‌ఫోర్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై టీ మురుగనంథం నిర్మిస్తున్న ఈ చిత్రానికి కార్తీక్ రాజా సంగీతం అందిస్తున్నాడు. టాలీవుడ్ నిర్మాత దిల్ రాజు తెలుగు రాష్ట్రాల్లో థియాట్రికల్ రైట్స్‌ను సొంతం చేసుకున్నారు.



## 'రాజాసాబ్'లో హీరోయిన్ ఛాన్స్ అలా వచ్చింది

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సినిమాలో ఛాన్స్ అంటే ఎవరైనా ఎగిరి గంతేస్తారు. కానీ ఓ నటి మాత్రం.. హీరోయిన్ అవకాశం ఇవ్వడం కోసం ఫోన్ చేస్తే ప్రాంక్ అనుకుంది. తర్వాత ఎంక్వైరీ చేసి నమ్మకం తెచ్చుకుంది. ఈ మొత్తం విషయాన్ని స్వయంగానే సదరు నటి బయటపెట్టింది. ఆ మూవీ 'రాజాసాబ్' కాగా.. నటి పేరు రిద్ధి కుమార్. ఇంతకీ అసలేం జరిగింది? మహారాష్ట్రకు చెందిన రిద్ధి కుమార్.. 'లవర్' అనే తెలుగు సినిమాతోనే హీరోయిన్ అయింది. 2018లో వచ్చిన ఈ మూవీలో రాజ్ తరుణ్ హీరో. దీని తర్వాత మలయాళ, మరాఠీ భాషల్లో తలో మూవీ చేసింది గానీ పెద్దగా గుర్తింపు రాలేదు. 2022లో వచ్చిన 'రాధేశ్యామ్'లో అతిథి పాత్రలో కనిపించింది. అనంతరం హిందీలో ఒకటి రెండు మూవీస్ చేసింది. ప్రస్తుతం ఈమె చేసిన 'రాజాసాబ్' విడుదలకు సిద్ధమవుతోంది. ఇందులో ముగ్గురు హీరోయిన్లలో ఒకరిగా రిద్ధి చేసింది. "రాజాసాబ్' చిత్ర నిర్మాతల్లో ఒకరైన ఎస్కేన్.. నాకు ఓసారి కాల్ చేశారు. మేం ప్రభాస్‌తో ఓ సినిమా చేస్తున్నాం. నిన్ను హీరోయిన్‌గా అనుకుంటున్నాం అని చెప్పారు. మొదట ఇదంతా నేను నమ్మలేదు. ప్రాంక్ చేస్తున్నారేమో అనుకున్నా. మా మేనేజర్??ని ఫోన్ చేసి కనుక్కుంటే నిజమని క్లారిటీ వచ్చింది. తర్వాత లుక్ టెస్ట్, ఆడిషన్ చేసి నన్ను తీసుకున్నారు' అని రిద్ధి కుమార్.. 'రాజాసాబ్'లో అవకాశం ఎలా వచ్చిందో చెప్పుకొచ్చింది. ప్రభాస్ నటించిన ఈ ఫాంటసీ కామెడీ మూవీకి మారుతి దర్శకత్వం వహించారు. రిద్ధి కుమార్‌తో పాటు నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించారు. లెక్క ప్రకారం డిసెంబరు 5న థియేటర్లలోకి రావాలి. కానీ వాయిదా వేశారు. జనవరి 9న మూవీని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. రీసెంట్?గా తొలి పాట రిలీజ్ చేశారు. ఇందులో ప్రభాస్‌తో పాటు రిద్ధి కుమార్ కనిపించింది.



# చరిత్ర సృష్టించిన దక్షిణాఫ్రికా..

## రెండుసార్లు స్వదేశంలో భారత్‌ను రెండుసార్లు సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన జట్టుగా ఘనత..!

స్వదేశంలో భారత జట్టు మరోసారి ఘోర పరాజయం పాలైంది. దక్షిణాఫ్రికా రెండు మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో భారత్ 2-0 తేడాతో ఓడించింది. కోల్‌కతా టెస్టును 30 పరుగుల తేడాతో.. తాజాగా గౌహతి టెస్ట్‌ను 408 పరుగుల తేడాతో గెలిచింది. ఇదే టెస్టుల్లో భారత్‌కు అతిపెద్ద ఓటమి. ఒకప్పుడు స్వదేశంలో టెస్టుల్లో విజృంభించిన భారత జట్టు ప్రస్తుతం.. పసికూనల స్థాయికి చేరింది. ఈ క్రమంలో ప్రపంచ టెస్ట్ చాంపియన్ దక్షిణాఫ్రికా సరికొత్త చరిత్ర సృష్టించింది. 25 సంవత్సరాల తర్వాత భారత్‌లో టెస్టు సిరీస్‌ను గెలిచింది. దక్షిణాఫ్రికా చివరిసారిగా 2000 సంవల్సరంలో భారతదేశంలో టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. ఆ సమయంలో దక్షిణాఫ్రికా టెస్ట్ సిరీస్‌లో భారత్‌ను క్లీన్ స్లీప్ చేసింది.




### 2000లో దక్షిణాఫ్రికా చేతిలో వైట్‌వాష్..

2000 సంవత్సరంలో దక్షిణాఫ్రికా రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భారత్‌ను వైట్‌వాష్ చేసింది. స్వదేశంలో భారత్‌పై దక్షిణాఫ్రికా రెండు టెస్ట్ సిరీస్‌లను గెలిచింది. రెండు టెస్టుల్లోనూ భారత్‌ను వైట్‌వాష్ చేసింది. ప్రోటీస్ జట్టు తన స్వదేశంలో రెండుసార్లు టెస్ట్ సిరీస్‌లో భారత్‌ను క్లీన్ స్వీప్ చేసిన తొలి జట్టునుగా నిలిచింది. భారత్ స్వదేశంలో మూడు సార్లు క్లీన్ స్వీప్‌కు గురైంది. దక్షిణాఫ్రికా కంటే ముందు న్యూజిలాండ్ సైతం వైట్‌వాష్ చేసిన విషయం తెలిసిందే.

### ఇక రెండుదేశాల మధ్య 17 ద్వైపాక్షిక టెస్ట్ సిరీస్‌లు..

భారత్-దక్షిణాఫ్రికా మధ్య టెస్ట్ క్రికెట్ 1992-93లో ప్రారంభమైంది. అప్పటి నుంచి రెండు జట్ల మధ్య మొత్తం 17 ద్వైపాక్షిక టెస్ట్ సిరీస్‌లు జరిగాయి. ఈ సిరీస్‌లలో భారత్ కేవలం నాలుగు మాత్రమే గెలిచింది. దక్షిణాఫ్రికా తొమ్మిది సార్లు గెలిచింది. మిగిలిన నాలుగు సిరీస్‌లు డ్రాగా ముగిశాయి. టెస్ట్ క్రికెట్‌లో భారత్‌పై దక్షిణాఫ్రికా ఆధిపత్యం ప్రదర్శించింది. దక్షిణాఫ్రికా గడ్డపై భారత్ ఇబ్బందులుపడింది. కానీ ఈ సిరీస్‌కు ముందు టీమిండియా ఇండియా స్వదేశంలో ప్రోటీస్‌పై అద్భుతంగా ప్రదర్శన ఇచ్చింది. దక్షిణాఫ్రికాతో సొంత మైదానంలో జరిగిన నాలుగు సిరీస్‌లను భారత్ గెలిచింది.

### ముగిసిన భారత ఆధిపత్యం..

తాజాగా స్వదేశంలో సైతం భారతదేశ ఆధిపత్యం ముగిసేలా కనిపిస్తోంది. భారత జట్టు తమ సొంత గడ్డపై దక్షిణాఫ్రికాతో మొత్తం ఎనిమిది టెస్ట్ సిరీస్‌లు ఆడింది. ఇందులో నాలుగు గెలిచింది. ఈ సిరీస్‌లతో సహా దక్షిణాఫ్రికా రెండు సిరీస్‌లను గెలుచుకుంది. రెండు సిరీస్‌లు డ్రాగా ముగిశాయి. కాగా, దక్షిణాఫ్రికా గడ్డపై భారత్ తొమ్మిది టెస్ట్ సిరీస్‌లు ఆడింది. దక్షిణాఫ్రికా జట్టు ఏడు సిరీస్‌లను గెలుచుకోగా, రెండు సిరీస్‌లు డ్రా అయ్యాయి. 1996, 2004, 2015, 2019లో దక్షిణాఫ్రికాపై భారత్ టెస్ట్ సిరీస్‌ను గెలిచింది. చివరిసారిగా దక్షిణాఫ్రికాను టెస్ట్ సిరీస్‌లో ఓడించింది. ఆరు సంవత్సరాల కిందట ఓడించింది. మరోవైపు, భారత్‌లో దక్షిణాఫ్రికా రెండుసార్లు మాత్రమే విజయం సాధించింది. 2000, 2025 సంవత్సరాల్లో భారత్‌ను వైట్‌వాష్ చేసి.. సిరీస్‌లను నెగ్గింది.

## మళ్లీ వరల్డ్ నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా రోహిత్ శర్మ..!



ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి నెంబర్ స్థానానికి చేరుకున్నాడు. న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ రాడిల్ మిచెల్‌ను అధిగమించి నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. గత రెండు మ్యాచుల్లో రేటింగ్ పాయింట్లు తగ్గడంతో రాడిల్ ర్యాంకు దిగజారింది. త్వరలోనే దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ప్రారంభం కానున్న క్రమంలోనే రోహిత్ అగ్రస్థానానికి దూసుకెళ్లాడు. రోహిత్ నంబర్ వన్ స్థానాకి చేరుకోవడంతో టీమిండియా అభిమానులు జట్టుకు శుభ సంకేతంగా భావిస్తున్నారు. ఇక ర్యాంకుల్లో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 4వ స్థానంలో, విరాట్ కోహ్లీ 5వ స్థానంలో, శ్రేయాస్ అయ్యర్ ఒక ర్యాంకు దిగజారి 9వ స్థానానికి చేరుకున్నాడు. మిచెల్ అగ్రస్థానాన్ని కోల్పోయినప్పటికీ న్యూజిలాండ్ ఇతర ప్లేయర్స్ రాణించారు. రచిన్ రవీంద్ర ఒక స్థానం ఎగబాకి 12వ స్థానానికి చేరుకున్నారు. డెవాన్ కాన్వే 11 స్థానాలు ఎగబాకి 31వ స్థానానికి చేరాడు. వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ తన అజేయ సెంచరీతో ర్యాంకింగ్స్‌లో ఎగబాకి 8వ స్థానంలో నిలిచాడు. ఇక బౌలర్లలో మిచెల్ శాంట్నర్, మాట్ హెన్రీల అద్భుత ప్రదర్శన చేయడంతో ర్యాంకులు పెరిగాయి. శాంట్నర్ 6వ స్థానం, హెన్ని 10వ స్థానంలో నిలిచాడు. జింబాబ్వే స్టార్ ఆటగాడు సికందర్ రజా తొలిసారిగా టీ20 అంతర్జాతీయ ఆల్ రౌండర్ ర్యాంకింగ్‌లో నంబర్ వన్ స్థానానికి చేరుకొని చరిత్ర సృష్టించాడు. ట్రై-సిరీస్‌లో అతని ఆల్ రౌండ్ ప్రదర్శన చేసి అందరి ప్రశంసలు అందుకున్నాడు. టెస్టుల్లో బౌలర్స్, ఆల్‌రౌండర్ల ర్యాంకుల్లో ర్యాంకులు మారాయి. ఇంగ్లండ్‌కు చెందిన ఓలీ పోప్ ఇప్పుడు 24వ స్థానానికి చేరుకున్నాడు. బంగ్లాదేశ్‌కు చెందిన తైజుల్ ఇస్లాం 15వ స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియాకు చెందిన ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ టెస్ట్ బౌలర్లలో 5వ స్థానానికి ఎగబాకాడు. ఆల్ రౌండర్ల జాబితాలో బెన్ స్టోక్స్ రెండవ స్థానానికి చేరగా.. ఆల్‌రౌండర్ల జాబితాలో చెందిన రవీంద్ర జడేజా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

# స్పోర్ట్స్

## సీఎస్‌కే బ్యాటర్ విధ్వంసర శతకం.. 37 బంతుల్లోనే..



దేశవాళీ టీ20 క్రికెట్ టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ-2025 లో గుజరాత్ జట్టు శుభారంభం చేసింది. ఎలైట్-సి గ్రూపులో భాగంగా బుధవారం నాటి మ్యాచ్‌లో సర్వీసెస్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపొందింది. ఓపెనర్ ఉర్విల్ పటేల్ విధ్వంసకర శతకం కారణంగా గుజరాత్ విజయం నల్లేరు మీద నడకలా మారింది.

### 182 పరుగులు

హైదరాబాద్‌లోని జింఖాన స్టేడియం వేదికగా టాస్ గెలిచిన గుజరాత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన సర్వీసెస్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. ఓపెనర్ గౌరవ్ కొచ్చర్ (37 బంతుల్లో 60) మెరుపు అర్ధ శతకం బాదగా.. అరుణ్ కుమార్ (29), జయంత్ గోయత్ (7 బంతుల్లో 29) రాణించారు. గుజరాత్ బౌలర్లలో హేమాంగ్ పటేల్, అర్జాన్ నాగ్వాస్వల్లా చెరో రెండు వికెట్లు తీయగా.. హర్షల్ పటేల్, రవి బిష్ణోయి, విశాల్ జేస్వాల్ తలా ఒక వికెట్ దక్కించుకున్నారు. ఇక లక్ష్య ఛేదనలో గుజరాత్ ఆది నుంచే దూసుకుపోయింది.

### చెలరేగిన ఓపెనర్లు

ఓపెనర్లలో ఆర్య దేశాయ్ ధనాధన్ ఇన్నింగ్స్ (35 బంతుల్లో 60)తో హాఫ్ సెంచరీ చేయగా.. కెప్టెన్ ఉర్విల్ పటేల్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 31 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్న ఈ వికెట్ కీపర్ బ్యాటర్.. మొత్తంగా 37 బంతుల్లో 119 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఉర్విల్ విధ్వంసకర శతక ఇన్నింగ్స్‌లో పన్నెండు ఫోర్లు, పది సిక్సర్లు ఉన్నాయి. 321కి పైగా స్ట్రైక్‌రేటుతో అతడు పరుగులు రాబట్టడం గమనార్హం. మిగతావారిలో రిపాల్ పటేల్ డకౌట్ అయినా పెద్దగా ప్రభావం పడలేదు. 12.3 ఓవర్లలోనే కేవం రెండు వికెట్లు నష్టపోయి గుజరాత్ 183 పరుగులు చేసి జయభేరి మోగించింది. శతక వీరుడు ఉర్విల్ పటేల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. కాగా ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు ఉర్విల్ పటేల్ ప్రాతినిథ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. ఐపీఎల్-2026 మినీ వేలానికి ముందు చెన్నై అతడిని రిటైన్ చేసుకుంది. ఇక ఫ్రాంఛైజీ నమ్మకాన్ని నిలబెడుతూ సొంత జట్టు గుజరాత్ తరఫున ఉర్విల్ తొలి మ్యాచ్‌లోనే ఇరగదీయడం గమనార్హం. కాగా ఏడాది ఐపీఎల్‌లో ఉర్విల్ మూడు మ్యాచ్‌లు ఆడి 68 పరుగులు చేశాడు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.